సాక్షి 24|7
సంగారెడ్డి
ఆదివారం 27-8-2017

ప్రధాన ప్రాజెక్టుల్లో నీటి మట్టం

	నల్లవాగు	సింగూరు
ప్రాజెక్టు సామర్థ్యం (అడుగులు)	1,493	1,717.93
ప్రస్తుత నీటి మట్టం (అడుగులు)	1,492.5	1,710.30
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	881	1,260
ఔట్‌ఫ్లో (క్యూసెక్కులు)	120	245

వినాయకుడు.. భక్తుడు.. ఓ సెల్ఫీ



ఏకదంతునికి ఎన్నెన్ని రూపాలో.. ఏ ఆకారంలోకి మలిచినా ఒదిగిపోవడం వక్రతుండుని ప్రత్యేకత. అందుకేనేమో పిల్లల దగ్గర్నుంచి పెద్దల వరకు ఆయనంటే భయం, భక్తితో పాటు కాస్తంత ప్రేమా ఎక్కువే. ఆయనతో కలిసి ఆడతారు. పాడతారు. సరదాగా సెల్ఫీలూ దిగుతారు. ఈసారి చవితి పర్వదిన వేళ వినాయకుడితో కలిసి 'సెల్ఫీ పండగ' చేసుకున్న వారి చిత్రాలతో పాటు మరెన్నో విశేషాలు ఈ వీకెండ్ ప్రత్యేకం.

- 7, 8-9, 10 పేజీల్లో..

వామ్మో.. డయేరియా

బెంబేలెత్తిన సిద్దాపూర్

- 100 మందికి సోకిందంటున్న తండావాసులు
- 12 మందికే అంటున్న అధికారులు
- గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

11 లో

చావులోనూ వీడని స్నేహం

3 లో

ఊపిరి

రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షం ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులకు ఊరటనిచ్చింది. ప్రధాన సాగునీటి వనరులు సింగూరు, నల్లవాగులోకి వరద నీరు చేరుతోంది. ఆర్‌సీపురం, అమీన్‌పూర్‌లో అత్యధికంగా పది సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. చెరువులు, కుంటలు ఇంకా పూర్తిస్థాయి జలకళ సంతరించుకోలేదు. నారాయణఖేడ్, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కొంత మేర ఆస్తి నష్టం జరిగింది. పెసరు, మినుము మినహా ఇతర పంటలకు ప్రస్తుత వర్షం ఊరటనిచ్చేదిగా ఉందని వ్యవసాయ శాఖ వర్గాలు వెల్లడించాయి.

-సాక్షి, సంగారెడ్డి



కంగ్టి: తడ్కల్ చిన్న చెరువు కింద వరినాట్లు వేసేందుకు భూమిని సిద్ధం చేసిన రైతులు

- రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు
- వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలకు ప్రాణం
- కోత దశలో పెసర, మినుము పంటలు
- సింగూరు ప్రాజెక్టు, నల్లవాగులోకి వరద నీరు

జిల్లాలో శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షంతో ప్రధాన సాగునీటి వనరుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. నారాయణఖేడ్, మనూరు, కంగ్టి, కల్హేర్, సిర్గాపూర్ మండలాలు మినహా మిగతా చోట్ల పెద్దగా చెరువులు, కుంటల్లోకి నీరు చేరడం లేదు. శనివారం ఉదయం వరకు జిల్లాలో 5.37 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆర్‌సీపురం, అమీన్‌పూర్ మండలాల్లో 10 సెంటీమీటర్ల వర్షం కురవగా, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో 9.5 సెంటీమీటర్లుగా నమోదైంది. జిల్లాలో భారీ నీటి పారుదల ప్రాజెక్టు సింగూరులోకి వేయికి పైగా క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. నల్లవాగు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టానికి

- మిగతా 2లో

ఊపిరి

▶మొదటిపేజీ తరువాయి

చేరుకోగా, శనివారం రాత్రికి అలుగు పోస్తుందని అంచనా వేస్తున్నారు. నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కంగ్టి మండలం వాసర్, ఊరవాగు, దామర్‌గిద్ద కాకివాగు ప్రాజెక్టులో నీరు చేరింది. నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్, గంగాపూర్ చెరువులు, మనూరు మండలంలోని కమలాపూర్ చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. సిర్గాపూర్– వాసర్ మార్గంలో నిర్మించిన డైవర్షన్ రహదారి దెబ్బతింది. డైవర్షన్ వద్ద వాగు దాటే ప్రయత్నం చేసిన సంగ్రాం అనే వ్యక్తి విద్యుదాఘాతానికి గురికావడంతో నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. న్యాలకల్ మండలం మామిడ్గిలో వర్షానికి గోడకూలి మూడు గేదెలు మరణించాయి.

పంటలకు ఊపిరి

జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 5.20 లక్షల ఎకరాలు కాగా, 4.13 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. పత్తి లక్ష్యానికి మించి సాగు కాగా, వరి, మొక్కజొన్న, కంది పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యాయి. ప్రస్తుత వర్షాలతో ఎక్కడా పంట నష్టం జరిగినట్లు నివేదికలు అందలేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శైలజ 'సాక్షి'కి వెల్లడించారు. పప్పు దినుసులకు సంబంధించి మినుము, పెసరు ప్రస్తుతం కోత దశలో ఉన్నాయి. గతంలో వర్షాలు లేక పూత దశలో దెబ్బతినగా, ప్రస్తుతం చేతికందే సమయంలో వర్షాలతో నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్న, చెరుకు, వరి, పత్తి పంటలకు ప్రస్తుత వర్షాలు ఊపిరిపోసేలా ఉన్నాయి. ప్రస్తుత వర్షాలతో రసం పీల్చే పురుగుల నుంచి విముక్తి లభిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో కొన్ని చోట్ల చెరుకు తోటల్లో నీరు చేరడంతో పంట దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

కొనసాగుతున్న లోటు వర్షపాతం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా జిల్లాను లోటు వర్షపాతం వీడటం లేదు. గత ఏడాదితో పోలిస్తే 3.6 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఖరీఫ్‌లో నారాయణఖేడ్‌లో అత్యధిక వర్షం కురియగా, 17 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ఝరాసంగం, మునిపల్లి, వట్‌పల్లి, సదాశివపేట, కొండాపూర్, హత్నూర, గుమ్మడిదల, జిన్నారం మండలాల్లో మాత్రం సాధారణ కంటే తక్కువ వర్షం నమోదైనట్లు వాతావరణ శాఖ నివేదిక వెల్లడిస్తోంది. ప్రస్తుత వర్షాలతో జల వనరుల్లో పెద్దగా నీరు చేరనప్పటికీ, భూగర్భ జలమట్టం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఎండీ పర్యటన



భూ పంపిణీ లబ్ధిదారులతో లచ్చిరాంబుక్యా

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మారేపల్లి, మల్కాపూర్, తొగర్‌పల్లి గ్రామాల్లో శనివారం ఎస్సీ కార్పొరేషన్ ఎండీ లచ్చీరాం బుక్యా పర్యటించారు. ఈ సందర్భంగా 2015–16లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. వివిధ పథకాల ద్వారా రుణాలు పొంది నిర్వహిస్తున్న వ్యాపారాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మారేపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మూడెకరాల భూమిని పంపిణీ చేసిన రైతులతో మాట్లాడి ఏఏ పంటలను సాగు చేస్తున్నారు. ఏ విధమైన దిగుబడి వస్తుంది అనే విషయాలపై ఆరా తీశారు. తొగర్‌పల్లిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన రాజు నర్సరీని పరిశీలించారు. అనంతరం లబ్ధిపొందిన ఆటోలు, మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన వ్యాయమశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీధర్, కొండాపూర్ జూనియర్ అసిస్టెంట్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయంలో..

సంగారెడ్డి టౌన్: ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయంలో వ్యవసాయ, భూగర్భ జల, ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో ఎస్సీ కార్పొరేషన్ ఎండీ లచ్చీరాంబుక్యా సమీక్ష సమావేశం నిర్వహించారు.

పాండిచ్చేరిలో ఎమ్మెల్యే గీతారెడ్డి



పాండిచ్చేరి సీఎం, పార్టీ నేతలతో గీతారెడ్డి

జహీరాబాద్: జహీరాబాద్ ఎమ్మెల్యే, ఏఐపీసీ సౌత్‌జోన్ రీజినల్ కో–ఆర్డినేటర్ జె.గీతారెడ్డి పాండిచ్చేరి వెళ్లారు. శనివారం పాండిచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, పీసీసీ అధ్యక్షుడు నమస్సివంను కలుసుకున్నారు. ఏఐపీసీ రీజినల్ కో–ఆర్డినేటర్ హోదాలో గీతారెడ్డి పాండిచ్చేరి వెళ్లి పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. పార్టీ బలోపేతం గురించి చర్చించారు. పాండిచ్చేరిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు వీలుగా ఉన్న అవకాశాల గురించి సూచించినట్లు తెలిసింది.

బాలల హక్కుల పరిరక్షణతోనే దేశాభివృద్ధి

సాధన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కు మురళీమోహన్

నారాయణఖేడ్: బాలల హక్కుల పరిరక్షణ జరగకుండా దేశాభివృద్ధిని ఊహించలేమని, పరిరక్షణ కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలన్సిన అవసరం ఉందని సాధన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కు మురళీమోహన్ పేర్కొన్నారు. సాధన సంస్థ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని సీఎల్ ఆర్సీలో శనివారం డివిజన్‌స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. హక్కుల పరిరక్షణ ఉద్యమంలా సాగితేనే అట్టడుగు వర్గాల పిల్లలందరూ అభివృద్ధి ఫలాలు అందుకోగలరని అన్నారు. విద్యా హక్కు చట్టంకోసం ఏళ్లుగా ఎన్నో సంస్థలు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు ఉద్యమాలు చేశాయని గుర్తు చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మారుతిరెడ్డి మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. వాసవీక్లబ్ జోన్ చైర్మన్ నగేష్ మాట్లాడుతూ.. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలు సూచిస్తే సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధి పథకం ఏపీడీ రాకేష్ శ్రీవాస్తవ, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు అశోక్, నరేష్, టీపీయూఎస్ నాయకులు జగదీష్, టీటీఎఫ్ నాయకులు కిషన్‌రావు, సీఐటీయూ నాయకులు చిరంజీవి, విఠల్, హెచ్‌ఎంలు ఏసుదాస్, రామారావు, అంజయ్య, గోపాల్, ఎంపీటీసీ మాణిక్యం, పాఠశాలల ఎస్‌ఎంసీ చైర్మన్లు, సాధన సంస్థ కోఆర్డినేటర్లు సీహెచ్ రాహుల్, డి.లింగం, ఎస్.రాజు, పి.యాదగిరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాధన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కు మురళీమోహన్

కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

సీపీఎం జిల్లా ప్రధాన కర్యాదర్శి మల్లేశం

సంగారెడ్డి(క్రైం): జిల్లాలో విచ్చలవిడిగా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా ప్రధాన కర్యాదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టరేట్ ఇన్‌చార్జి ఏఓ నర్సింహాచారికి నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కాలుష్యాన్ని అరికడతామని చెబుతున్నప్పటికీ అమలుకు నోచుకోవటం లేదన్నారు. జిల్లాలో పటాన్‌చెరు, జిన్నారం, కొండాపూర్, దిగ్వాల్, జహీరాబాద్ ప్రాంతాల్లో అరబిందో, రెడ్డి, ఎంఎస్ఎన్, న్యూలాండ్ తదితర కంపెనీలు విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయన్నారు. వ్యవసాయ భూములు, చెరువులు, కుంటలు, బోరుబావుల్లోని గ్రౌండ్ వాటర్ పూర్తిగా కాలుష్య భరితంగా మారుతున్నాయన్నారు. రైతులు తమ భూములను వదులుకుని కూలీలు, హమాలీలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూముల్లో పంటలు పండకపోవడంతో పాటు మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయన్నారు. గత్యంతరం లేక వలస వెళ్తున్నారని తెలిపారు. సంగారెడ్డిలో సగానికి పైగా చెరవులు, కుంటలు కాలుష్యమయం అవుతున్నాయన్నారు. గాలిలలోకి కాలుష్యం వదలటంతో వాయు కాలుష్యం ఏర్పడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని కాలుష్యకారక పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కాలుష్యమైన చెరువులను శుద్ధి చేయించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా నాయకులు జయరాజు, మాణిక్యం, సాయిలు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి ఏఓకు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

కళాకారునికి అభినందన

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి పట్టణానికి చెందిన కళాకా రుడు పాల్ సురేందర్‌ను కలెక్టర్ మణిక్క రాజ్ కణ్ణన్ ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో జ్ఞాపికను ఇచ్చి అభినందించారు. పాల్ సురేందర్ నేతృత్వంలో ఆ కార్యక్రమంలో ప్రత్యేకంగా దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ పాటలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా మెమొంటో అందజేసి అభినందించారు.



పాల్ సురేందర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

ఏఎన్‌సీ రాష్ట్ర కార్యదర్శి చాంద్‌పాషా

కొండాపూర్(సంగారెడ్డి): ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంబేడ్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాంద్‌పాషా డిమాండ్ చేశారు. పేదల సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి లేని వారికి రెండెకరాల వ్యవసాయభూమి, నిరుద్యోగ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు రూ.2 లక్షల వరకు నేరుగా రుణాలు అందించాలన్నారు. ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉర్దూ, మైనార్టీ గురుకులాల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, వర్షాకాలంలో ఇళ్లు కూలిన వారికి ఇళ్లు మంజూరు చేయాలని, పోలీసులు, హోంగార్డులు, జర్నలిస్టులందరికీ డబుల్‌బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం ఒక్కో వ్యక్తికి ఇస్తున్న ఆరు కిలోల బియ్యాన్ని 30 కిలోలకు పెంచి 15 లీటర్ల కిరోసిన్‌ను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

చావులోనూ వీడని స్నేహం

- రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి
- ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- మృతులంతా ఎర్రారం వాసులే..


ప్రభాకర్(ఫైల్)


మృతుడు ప్రభాకర్


పాషా(ఫైల్)


రమేశ్ (ఫైల్)


ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో

జోగిపేట(అందోల్): ఒకరంటే ఒకరికి ప్రాణం.. కులమత భేదాలు లేకుండా సంవత్సరాలుగా కలిసి ఉంటున్నారు... పండుగల్లో మమేకమయ్యే స్నేహితులు... రోడ్డు ప్రమాదంలో కలిసి చనిపోవడం అందరి హృదయాలను కదిలించింది. శుక్రవారం సాయంత్రం జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అందోలు మండలం ఎర్రారం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం... ఎర్రారం వైపు నుంచి వస్తున్న ఆటోను జోగిపేట వైపు నుంచి వస్తున్న హైదరాబాద్–2 డిపోకు చెందిన టీఎస్ 08 యూబీ 5100 నంబరు గల ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో ఆటో నడుపుతున్న రమేశ్(23), పాషా(22) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రభాకర్(20)కు తీవ్రగాయాలు కావడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. అందోలు మండలం ఎర్రారం గ్రామానికి చెందిన ఈ ముగ్గురు జోగిపేటకు పని నిమిత్తం వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది.

అరగంట సేపు ప్రాణాలతో...

ఆటోను బస్సు ఢీకొనగానే ఎడమవైపు రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆటోలోని వారంతా ఇరుక్కుపోయారు. వారిని బయటకు తీసేందుకు అరగంట సమయం పట్టింది. డ్రైవర్‌కు ఆటో ఇనుప రాడ్లు బలంగా గుచ్చుకోవడంతో పేగులు బయటకొచ్చాయి. బలమైన గాయాలు తలగడంతో పాషా ఆటోలోనే మృతి చెందారు. చాకలి ప్రభాకర్‌కు తలపై బలమైన గాయాలయ్యాయి. కొన ఊపిరితో అతడు చాలా సేపు కొట్టుమిట్టాడాడు. ప్రభాకర్ తల నుంచి తీవ్ర రక్తస్రావం కావడంతో అస్వస్థతకు గురయ్యాడు. అతన్ని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమ చికిత్సలు చేసి సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చాలా రక్తస్రావం కావడంతో మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సీఐ వెంకటయ్య, ఎస్ఐ పరమేశ్వర్ సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

అత్తగారు బైకు కోసం డబ్బులిస్తే ఆటో కొన్నాడు..

ఆరు మాసాల క్రితం రమేశ్‌కు టేక్మాల్ మండలం వెల్పుగొండకు చెందిన లక్ష్మితో వివాహం చేశారు. అత్తగారు వరకట్నం కింద బైక్ తెచ్చుకోవాలని డబ్బులు ఇచ్చారు. బైక్ ఎందుకని... ఆటో అయితే నడిపించుకొని ఆర్థికంగా సమస్యలు తీర్చుకోవచ్చునని రమేశ్ నిర్ణయించుకున్నాడు. కొత్త ఆటోను కొనుగోలు చేశాడు. జీవనాధారం అవుతుందనుకున్న ఆటోలోనే తన ప్రాణాలు పోతాయని ఊహించలేదు. ఈ విషయాన్ని అతని భార్య గుర్తు చేసుకుంటూ రోదిస్తుంచడం ఆ ప్రాంతంలోని వారినందరినీ కంట తడిపెట్టించింది. పాషా హైదరాబాద్‌లో కుక్కర్‌గా పని చేస్తున్నాడు. ప్రభాకర్ ప్రైవేటు పనులు చేసుకుంటున్నాడు.

ఎర్రారంలో విషాదఛాయలు

అందోలు మండలం ఎర్రారానికి చెందిన ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం సమాచారం అందగానే వందలాది మంది సంఘటనా స్థలానికి, ఆస్పత్రికి తరలి వచ్చారు. పండుగల సమయాల్లో ఒకరికొకరు కలుసుకుని ఆనందంగా ఉండే స్నేహితులు రోడ్డు ప్రమాదలో మృతి చెందడాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే రమేశ్ సుపరిచితుడు.

ఆటో డ్రైవర్ రమేశ్ తండ్రి బొట్టు చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు. హైదరాబాద్ డిపోకు చెందిన బస్సు అతివేగంగా... అజాగ్రత్తగా నడిపినందుకు డ్రైవర్ గండికోట శేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. మృతదేహాలకు జోగిపేట ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

మానసిక ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న ఫణీంద్ర

సిద్దిపేటఅర్బన్: పట్టణంలోని ఓ బైక్ జోన్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న వ్యక్తి మానసిక ఒత్తిడితో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి శివారులోని మెట్టుబండల వద్ద శనివారం వెలుగు చూసింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా మండపేటకు చెందిన ఎనమల రామకృష్ణ అలియాస్ కృష్ణ ఫణీంద్ర(35) రెండున్నర ఏళ్ల నుంచి సిద్దిపేట పట్టణంలోని ఖదరపురాలో భార్యతో కలిసి ఉంటున్నాడు. పట్టణంలోని ఆర్‌ఆర్ బైక్ జోన్‌లో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. మూడు రోజుల క్రితం బైక్ జోన్‌లో ఆడిట్ నిర్వహించారు. అక్కడ ఏమైందో తెలియదుగానీ... ఫణేంద్ర మనస్థాపానికి గురయ్యాడు. శుక్రవారం సాయంత్రం కృష్ణఫణీంద్ర ఇంట్లో చెప్పి తన బైక్(ఆక్టీవా) తీసుకుని బయటకు వెళ్లాడు. రెండు బీర్లు, పురుగుల మందు డబ్బాతో లింగారెడ్డిపల్లి శివారులోని మెట్టుబండల వద్దకు వెళ్లాడు. మొదట బీర్లు తాగాడు. తర్వాత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి

- పండుగకు ఇంటికి వస్తూ మృత్యువాత
- తొనిగండ్లలో విషాదఛాయలు


శారద మృతదేహం


బాలుడి మృతదేహం


శారద(ఫైల్)


శ్రీనిధ్(ఫైల్)

రామాయంపేట(మెదక్): వినాయక చవితి పండుగను తమ స్వగ్రామంలో నిర్వహించుకుందామని బైక్‌పై సంతోషంగా వస్తున్న ఆ కుటుంబాన్ని చూసి విధికి కన్ను కుట్టింది. కారు రూపంలో వచ్చిన మృత్యువు తల్లి, కుమారుడిని బలి తీసుకుంది. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కుటుంబ పెద్ద, అతని కూతురు చావుబతుకులతో పోరాడుతున్నారు. రామాయంపేట మండలం తొనిగండ్లలో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే... తొనిగండ్ల గ్రామానికి చెందిన అమ్మన్నగారి సురేశ్ మండలంలోని లక్ష్మాపూర్ పంచాయతీ పరిధిలోని బాపనయ్య మోతుకుల తండాలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. అతని భార్య శారద (40) కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలోని హైస్కూల్‌లో సీనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్నారు. వీరికి 11 ఏళ్లలోపు కుమారుడు శ్రీనిధ్(తనీశ్), కూతురు శ్రీనిధి ఉన్నారు. శ్రీనిధ్ కామారెడ్డిలో ఐదో తరగతి, శ్రీనిధి రెండో తరగతి చదువుతున్నారు. ఉద్యోగరీత్యా వారు కామారెడ్డిలో నివాసం ఉంటున్నారు. వినాయక చవితి పండుగను తమ స్వగ్రామంలో నిర్వహించుకోవడానికి సురేశ్ తన భార్యా పిల్లలతో కలిసి బైక్‌పై తొనిగండ్లకు బయలుదేరారు. ఆ జిల్లాలోని బిక్కనూరు మండలం అంతంపల్లి తండా వరకు రాగానే వెనుక నుంచి అతివేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొంది.

ఈ ప్రమాదంలో శారతతో పాటు ఆమె కుమారుడు శ్రీనిధ్ అక్కడిక్కడే మృతి చెందారు. సురేశ్‌తో పాటు కూతురు శ్రీనిధి తీవ్ర గాయాలకు గురయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పండుగ రోజు విషాదం

- ఆకుల సేకరణకు వెళ్లి..
- విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి


ప్రశాంత్ (ఫైల్)


ప్రశాంత్ మృతదేహం

శివ్వంపేట(నర్సాపూర్): వినాయక చవితి పండుగ కోసం హుషారుగా పూజకు అవసరమైన ఆకుల సేకరణకు వెళ్లిన యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేటలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ గంగరాజు, గ్రామస్తుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన నర్సింగరావు, మల్లమ్మల దంపతుల కొడుకు ప్రశాంత్(23) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం వినాయక చవితి పండుగ సందర్భంగా ఇంట్లోకి పూజకు అవసరమైన ఆకుల సేకరణకు పొలాల్లోకి వెళ్లాడు. అడవి పందుల బారి నుంచి రక్షించుకునేందుకు ఇదే గ్రామానికి చెందిన గొల్ల సత్తయ్య తన మొక్కజొన్న పంట చుట్టూ విద్యుత్ తీగ ఏర్పాటు చేశాడు. ఆ తీగను గమనించని ప్రశాంత్ అటుగా వెళ్తున్న క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. పండుగ వేళ యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తూప్రాన్ సీఐ లింగేశ్వర్‌రావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి నర్సింగరావు ఫిర్యాదు మేరకు పోలీసులు గొల్ల సత్తయ్యపై కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అదుపు తప్పిన బైక్.. మహిళ మృతి


మృతిచెందిన కవిత

జగదేవ్‌పూర్(గజ్వేల్): బైక్ ఆదుపు తప్పిన ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని అలిరాజ్‌పేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వీరన్న కథనం ప్రకారం... మండలంలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి కిషోర్, కవిత దంపతులు. ఇటీవల కిషోర్ తండ్రి మృతి చెందారు. శుక్రవారం 3వ రోజు కావడంతో దినకర్మ కోసం కిషోర్, కవిత బైక్ మీద జగదేవ్‌పూర్ వచ్చారు. దినకర్మకు కావాల్సిన సామగ్రి దొరక్కపోవడంతో బైక్‌పై ఇద్దరూ గజ్వేల్‌కు బయలుదేరారు. అలిరాజ్‌పేట దగ్గరకు రాగానే కుక్కను తప్పించబోయి బైక్ అదుపు తప్పడంతో వెనుకాల ఉన్న కవిత కింద పడింది. ఆమెకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గజ్వేల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కవిత మృతి చెందింది. పండుగపూట కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ మేరకు ఎస్ఐ వీరన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం


రూపేరావు(ఫైల్)

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని కిష్టాయిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బొల్లారం సీఐ సతీష్‌రెడ్డి కథనం ప్రకారం... కిష్టాయిపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్ రూపేరావు(52) ఈ నెల 23న ఇంటి నుంచి గడ్డపోతారం పారిశ్రామిక వాడలో తాను నిర్వహిస్తున్న దుకాణానికి వెళ్తున్నానని చెప్పాడు. నాటి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా అతని ఆచూకీ లభించలేదు. అతని భార్య భాగ్యలక్ష్మి శనివారం బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ సతీష్‌రెడ్డి చెప్పారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
32.4°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

తిరుమల సమాచారం


తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ సాధరణం కంటే ఎక్కువగా ఉంది. భక్తులు స్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్ధన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామి వారికి తీర్ధపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30కి ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్ధన (పవళింపు సేవ).

ఆలయంలో ఆదివారం గదుల సమాచారం:
రూ.300 గదులు 60 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 24 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య ఫోన్: 95537 83488





భారీగా పెరిగిన పత్తి సాగు

Padi-Panta

- పప్పు ధాన్యాలపై తీవ్ర ప్రభావం
- చీడపీడల బెడద తగ్గుముఖం

మునిపల్లి(అందోల్): గతంకంటే పత్తి సాగు జిల్లాలో గణనీయంగా పెరిగిందని వ్యవసాయాధికారుల లెక్కలు చెబుతున్నాయి. సాధారణంగా రైతులు సాగు చేయాల్సిన విస్తీర్ణాన్ని మించి పత్తి పంట సాగు చేస్తున్నారు. పత్తి పంట అధికంగా సాగు చేయడంతో వివిధ రకాల పప్పు ధాన్యాల సాగుపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని సంబంధిత వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం పత్తి పంట సాగును పెంచుకుంటూ పోవడమే తప్ప పప్పుధాన్యాల సాగుపై మొగ్గు చూపకపోవడంతో పత్తి పంటపై రైతులు ఎంత మమకారం పెంచుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు పత్తి పంట సాగు తేలిక కావడమే కాకుండా చీడపీడల బెడద కూడా తక్కవనే చెప్పవచ్చు. పత్తి పంటకు సరైన వర్షాలు లేకున్నా తట్టుకునే శక్తి ఉండడంతో రైతులు పత్తి పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. వివిధ రకాల పప్పుధాన్యాలకు వర్షం సక్రమంగా పడకపోతే పంట ఎక్కడికక్కడ వాడిపోయి.. ఎండిపోవడమే కాకుండా పంట దిగుబడి కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని రైతులు గట్టి నమ్మకం పెట్టుకున్నారు. దీంతోనే ఆయా గ్రామాల్లో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. పత్తి పంటలో కలపుతీత పనులు సులువు కావడమే కాకుండా పత్తి పంటకు పురుగు నివారణ కోసం వివిధ రకాల మందులను పిచికారీ చేయడం రైతులకు తేలికవుతుంది. గతంలో పత్తి పంటలకు పచ్చ పురుగు, శనిగ పురుగు బెడద కారణంగా పంట నష్టపోవడంతో వివిధయా గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.

పెరిగిన సాగు విస్తీర్ణం..

పత్తి పంటను సాధారణం విస్తీర్ణం కంటే రైతులు రెండు రెట్లు అధికంగా సాగు చేస్తున్నారు. గతంలో వివిధరకాల పప్పుధాన్యాలు, జొన్నలు, మిరప, కంది, శనగ, పెసర,


పత్తి పంట దిగుబడి కోసం ఎరువు పోస్తున్న యువకులు

మినుము పంటలతోపాటు అనేక పంటలు సాగు చేసేవారు. ఆ పంటల సాగులో పెట్టిన పెట్టుబడి రాకపోవడమే కాకుండా దిగుబడి అంతంతమాత్రం రావడంతో రైతులు పత్తి పంట సాగుపై మమకారం పెంచుకున్నారు. మండలంలోని తాటిపల్లి, చీలపల్లి, పెద్దలోడి, మునిపల్లి, ఖమ్మంపల్లి, పొల్కంపల్లి గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సుమారు 53,518 ఎకరాలుండగా.. వాటిలో 28 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తున్నారంటే పత్తి పంటపై రైతులు ఏమేర మమకారం పెంచుకున్నారో అర్థం చేసుకోవచ్చు. మిగతా వ్యవసాయ భూముల్లో చెరుకు, సోయాబీన్, కంది, జొన్న, వరి తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నట్లు వ్యవసాయాధికారుల లెక్కలు చెబుతున్నాయి.

ప్రతి ఏటా పెరుగుతుంది..

ఆరు సంవత్సరాల క్రితం మండలంలో కేవలం 8 వేల ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. పత్తి పంట అధిక దిగుబడి కోసం వివిధ రకాల చీదపీడలు ఆశించకుండా ఎప్పటికప్పుడు రైతులు వివిధ రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. దీంతో వాటి బెడద తగ్గుముఖం పడుతోందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

పత్తి పంటతోనే అధిక లాభం..

వివిధ రకాల పప్పుధాన్యాల కంటే పత్తి పంటపైనే అధిక దిగుబడి సాధించవచ్చు. పత్తి పంటకు గిట్టుబాటు ధర అంతంత మాత్రంగా ఉన్నా దిగుబడి ఎక్కువగా వస్తుంది.

– గొల్ల మధు, తాటిపల్లి

రైతులకు అవగాహన..

పత్తి పంటతోపాటు వివిధ రకాల పంటలు ఎలా దిగుబడి సాధించాలో రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. పంటల్లో అంతర పంటలు వేయాలని రైతులకు పలు సూచనలు ఇస్తున్నాం.

– రహీం, వ్యవసాయ విస్తీర్ణ అధికారి

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
135	158



హలో సాక్షి..

సంగారెడ్డి టౌన్: 99854 89901, సంగారెడ్డి రూరల్: 77021 08156, సంగారెడ్డి అర్బన్: 95737 01997, సంగారెడ్డి జోన్: 85019 25249, సదాశివపేట: 97053 47294 సదాశివపేట రూరల్: 93464 69540, కొండాపూర్: 99893 26068, హత్నూర: 99669 10336, సంగారెడ్డిక్రైం: 94935 37021

public voice

సమస్యలు పరిష్కరించండి

బాలజినగర్‌లో నెలకొన్న సమస్యలు వెంటనె పరిష్కరించాలి. మురుగు కాలువలు, అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ప్రస్తుత వర్షాకాలంలో రోడ్లపై గుంతలు ఏర్పడి నీరు నిలిచి ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందికరంగా ఉంది.చెత్తాచెదారం ఎక్కడికక్కడె వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



–శ్యాంసుందర్

రోడ్డు పనులు పూర్తి చేయాలి

పట్టణ పరిధిలో చేపడుతున్న ప్రధాన రహదారి పనులను వెంటనే పూర్తి చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. నత్తనడకన పనులు జరుగుతుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విస్తరణ రోడ్లకు ఇరువైపులా కంకర వేసి వదిలి వేస్తున్నారు.



–రవి కార్మికుడు

కాలువ నిర్మించాలి

పట్టణ పరిదిలోని వీరభద్రనగర్ కాలనికి అనుసంధానంగా ఉన్న ప్రధాన మురుగు నీటి కాలువకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. రోడ్డు విస్తరణలో భాగంగా పూర్తి స్థాయిలో నిర్మాణం జరిపితే సమస్య తొలుగుతోంది. రోడ్డుపై వినాయక మండపం వీరభద్రస్వామి దేవాలయం ఎదుట ఏర్పాటు చేశాం. వర్షం కురిసినప్పుడు రోడ్డుపై మురుగునీరు చేరుతోంది.



–బానాల శ్రీకాంత్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

జై..జై గణేశా



మున్సిపల్ పరిధిలో 23 వార్డుల ప్రాంతాల్లోని వాడవాడల 95 వినాయక,60 వరకు బాలవినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణ పరిధిలోని పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో 15ఫీట్లకు పైగా పూగా వివిధ ఆకారాలు, ఆకృతులతో ఆకట్టుకునేలా విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణంలోని పాతకేరిలోని రాణాప్రతాప్ వినాయక్ సేవాసదన్ ఆధ్వర్యంలో రంగురంగుల మండపాన్ని తయారు చేశారు, లంబోదర, బజ్‌రంగ్‌దళ్, గజకర్ణరాయ్, శ్రీరాంసేన, శ్రీభవానిమందిర్, శ్రీవాజిసేన, శ్రీరాఘవేంద్ర, నవశక్తి, తదితర యూత్‌ల ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. -సదాశివపేట

న్యూస్ బాక్స్

గణనాథునికి పూజలు



సదాశివపేటరూరల్ (సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఎన్కేపల్లి, ఆరూర్, కంబాలపల్లి, రేజింతల్, నిజాంపూర్, పెద్దాపూర్, నందికంది, సిద్ధాపూర్, అంకేనపల్లి, చందాపూర్, ఆత్మకూర్, బాబిల్గాం తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రతి గ్రామంలో యువజన సంఘాల, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.



వినాయక చవితి పండుగను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హత్నూర , దౌల్తాబాద్, గుండ్ల మాచునూర్, చింతల్‌చెర్వు, సిరిపురతో పాటు అన్ని గ్రామాల్లో సుమారు వందకు పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.దౌల్తాబాద్ శివాలయంలో ప్రత్యేక మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.

– హత్నూర(సంగారెడ్డి)

శ్రీవారికి ప్రత్యేకపూజలు



సదాశివపేట రూరల్(సంగారెడ్డి):మండల పరిధిలోని వెంకటాపూర్లో గల వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలను నిర్వహించేందుకు భక్తులు పెద్దఎత్తున బారులు తీరారు. సుప్రభాత సేవ, అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వేంకన్న, ఉప సర్పంచ్ ఓగ్గు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు.. కౌన్సిలర్ వాయిస్

సంగారెడ్డి టౌన్ : పట్టణంలోని ఆరోవార్డు పరిధిలో పెద్ద మోరీ(ప్రధాన మురుగు కాలవ) పాడైపోయింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోరీపై పైకప్పు లేక పోవడంతో స్థానిక కాలనీ వాసులకు దుర్గంధం వస్తోంది. అధికారులు స్పందించాలి. మోరీని తిరిగి నిర్మించాల్సి ఉంది. రామ్ మందిర్ నుండి ఖాసీం సాహెబ్ ఇంటి వరకు దీనితో పాటు భవానీ మందిర్ నుండి దిడ్డి గౌని వరకు బీటీ రోడ్డు వేయాల్సి ఉంది. అంతర్గత రోడ్లు సైతం పాడైపోయాయి. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లు వేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు. వార్డు పరిధిలో చెత్తా చెదారం పేరుకుపోయింది. రోజూ చెత్త సేకరించకపోవడంతో ఈ సమస్య తలెత్తింది.



ఆరో వార్డు కౌన్సిలర్‌గా రెండోసారి ఎన్నికయ్యా. ఇప్పటికే వార్డు పరిధిలో 60 శాతం పనులు పూర్తి చేశా. పెద్ద మోరీ (ప్రధాన మురుగు కాలవ) నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయి. త్వరలోనే పనులు చేపడతాం. వార్డు లోని అంతర్గత రోడ్లతో పాటు రామ్ మందిర్ నుండి ఖాసీం సాహెబ్ ఇంటి వరకు, భవాని మందిర్ నుండి దిడ్డి గౌని వరకు నిధలు విడుదలయ్యాయి. టెండర్లు పిలిచి త్వరలో పనులు పూర్తి చేస్తాను. పదవీ కాలం ముగిసే లోపు వంద శాతం అభివృద్ధి చేస్తా . చెత్త విషయంపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశాను సమస్య పరిష్కరిస్తామన్నారు . –ఉదయకిరణ్, ఆరో వార్డు కౌన్సిలర్

పత్తి చేనులోకి వర్షపు నీరు

హత్నూర(సంగారెడ్డి): మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పత్తి చేనుల్లోకి నీరు చేరడంతో కొంత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.మండలంలోని గుండ్ల మాచునూర్, బోరపట్ల, పన్యాల, బడంపేట, నవాబుపేట తదితర గ్రామాల శివారులోని పత్తి చేనుల్లోకి వర్షపు నీరు చేరింది.పత్తికి కొంత నష్టం జరిగినప్పటికీ వరి,మొక్కజొన్న పంటలకు ఈ వర్షంతో ఎంతో మేలు చేకూరిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని పలు చెరువు, కుంటల్లో సైతం నీరు రావడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు.

జాతీయ ప్రతిభా పురస్కారాలకు ఎంపిక

నారాయణఖేడ్: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇటీవల ప్రకటించిన జాతీయ ప్రతిభా పురస్కారాలకు నారాయణఖేడ్ వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన మానస, పావని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

వాన

రెండు రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ఈ వర్షాలు పంటలకు ప్రాణం పోశాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నల్లవాగుకు జలకళ


సిర్గాపూర్(నారాయణఖేడ్): జిల్లాలోని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన నల్లవాగులో భారీగా వరద నీరు చేరింది. ఎగువ ప్రాంతాలైన కంగ్టి, సిర్గాపూర్ మండలాల్లోని తడ్కల్, ఉజలంపాడ్, చీమల్‌పాడ్, ముబారక్‌పూర్, నాగన్‌పల్లి, పొట్‌పల్లి, గరిడెగామ, వాసర్, కర్ణాటక రాష్ట్రంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు ప్రాజెక్టులో భారీగా వరద నీరు చేరుతోంది. నల్లవాగు ప్రాజెక్టు ఎగువ గ్రామాల్లో, మండలంలోని కొన్ని గ్రామాల్లో వర్షపాతం 37.20 మిల్లీమీటర్లుగా నమోదైంది. గతవారం కురిసిన వర్షాలకి ప్రాజెక్టులో 1,491ఫీట్ల నీరుండగా శుక్రవారం వర్షంతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,493 అడుగులు ఉండగా శనివారం సాయంత్రం వరకు 1,492.5 అడుగులకు చేరింది. మొత్తం నీటి సామర్థ్యం746 మిలియన్ క్యుబిక్‌ఫీట్లు కాగా 721.23 ఎంసీఎఫ్‌టీలు ఉన్నట్లు, ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 881 క్యూసెక్కులు కాగా అవుట్‌ఫ్లో 120 క్యూసెక్కులు ఆయకట్టుకి వదులుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ సూర్యకాంత్ తెలిపారు.


నిండుకుండలా నల్లవాగు

‘నారింజ’లోకి వరద నీరు


ప్రాజెక్టు దిగువన ఉన్న కర్ణాటక వైపు వెళ్తున్న అదనపు నీరు

జహీరాబాద్: జహీరాబాద్ మండలం కొత్తూర్(బి) గ్రామ శివారులోని నారింజ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరడంతో షట్టర్లపై నుంచి అర ఫీటు మేర పొర్లి ప్రవహిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు సామర్థ్యం మేరకు వరద నీరు వచ్చి చేరింది. శుక్రవారం అర్ధరాత్రి జహీరాబాద్ పట్టణంలో భారీ వర్షం కురిసింది. దీంతో 9.5 సెం.మీ మేర వర్షపాతం నమోదైంది. నారింజ ప్రాజెక్టులోకి వచ్చిన వరదనీరు షటర్ల పైనుంచి దిగువ భాగాన ఉన్న కర్ణాటక వైపు పరుగులు పెడుతోంది. ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియాలో తగినంత వర్షం కురవక పోవడంతో షట్టర్లను పైకి ఎత్తాల్సిన అవసరం రాలేదని నీటి పారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. కోహీర్ మండలంలో 5.6 సె.మీ, ఝరాసంగం మండలంలో 3.2 సెం.మీ మేర వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కురియడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న, చెరకు, అరటి, అల్లం తదితర పంటలకు మేలు కలిగిందంటున్నారు. పెసర పంటకు మాత్రం కొంత మేర నష్టం వాటిల్లింది.


నారింజ ప్రాజెక్టులో షట్టర్ల పైనుంచి ప్రవహిస్తున్న నీరు




సంగారెడ్డి పట్టణంలో జోరుగా కురుస్తున్న వర్షం


సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద..


సిర్గాపూర్: సిర్గాపూర్-వాసర్ మధ్య కొట్టుకుపోయిన వంతెన


సంగారెడ్డిలో..




సంగారెడ్డిలోని నాల్ సాబ్ గడ్డలో ఇళ్ల ముందు చేరిన నీరు



- ఫొటోలు : సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

సాక్షి
సంగారెడ్డి | ఆదివారం | ఆగస్టు | 27 | 2017
7

మేమే తయారు చేసుకున్నాం..



చెరువులో ఉన్న మట్టిని తెచ్చి ఆవుపేడలో కలిపి విగ్రహాలను మేమే తయారు చేశాం. ఆకర్షణ కోసం కాకుండా భక్తితో పూజించాలి. మట్టివిగ్రహాలతో భూమి సారవంతంగా మారుతుంది. పంటలు బాగా పండుతాయి. 108 మట్టిచెట్ల విగ్రహాలకు 108 చెట్ల పేర్లు పెట్టుకుని ప్రతి రోజు పూజిస్తున్నాం. చెరువులో కాకుండా కొబ్బరి చెట్ల వద్దే నిమజ్జనం చేయనున్నాం.

- శిరీష, పదో తరగతి, చెంచల్‌చెర్వుపల్లి

ప్రాధాన్యతను చాటుతున్నాం..

“ పూర్వీకులు నిర్మించిన చెరువులను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన వినాయకవిగ్రహాలతో నీటి కాలుష్యంతో అనేక వ్యాధులు వచ్చే అవకాశముంది. చెరువులను రక్షించుకోవాలంటే మట్టివిగ్రహాలను పూజించాలని తొలి ప్రయత్నంగా విద్యార్థుల నుంచే శ్రీకారం చుట్టాం.

- జీవన్‌రెడ్డి, తిరంగా ఫౌండేషన్, నిర్వాహకుడు, చెంచల్‌చెర్వుపల్లి

పర్యావరణ గణపతికి జై

వినాయకుడంటే విఘ్నాలు తొలగించే ఆది దేవుడు.. ఏ శుభకార్యమైనా వినాయకుడి ప్రతిమను ప్రతిష్ఠించి.. పూజించిన తర్వాతే మిగితా తంతును కొనసాగిస్తారు. ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం. కాగా ప్రస్తుతం వినాయక విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాలతో వాడకం మూలంగా జీవకోటి మనుగడకు పెనుప్రమాదం వాటిల్లడంతో.. వాతావరణం, నీటి కాలుష్య నివారణకు ‘తిరంగా ఫౌండేషన్’ సరికొత్త సంప్రదా యానికి తెరలేపింది. నేటి విద్యార్థులే బావిభారత పౌరులని, ఈ సరికొత్త ప్రయోగానికి విద్యార్థుల నుంచే నాంది పలకాలనే సంకల్పంతో సమాజానికి ఓ చక్కటి సందేశాన్ని ఇచ్చేందుకు ‘తిరంగా ఫౌండేషన్’ పూనుకుంది. కోహెడ మండలం చెంచల్‌చెర్వుపల్లిలో ‘తిరంగా ఫౌండేషన్’ అనేక సామాజిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరుస్తోంది. నీటి కాలుష్య నివారణకు మట్టిగణపతుల విగ్రహాలను వినియోగించాలనే కాన్సెప్ట్‌తో సమాజానికి ఆదర్శంగా నిలిచేలా తమ వంతు బాధ్యతను నెరవేర్చే ప్రయత్నం చేస్తోంది...

- హుస్నాబాద్



మట్టి వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థినులు

అందరూ దేవుడిని పూజిస్తే.. వీళ్లు ప్రకృతిని ప్రేమిస్తున్నారు

- ఆవుపేడ, చెరువు మట్టి మిశ్రమంతో మట్టి విగ్రహాల తయారీ
- సరికొత్త సంప్రదాయానికి నాంది పలికిన విద్యార్థులు
- 108 మట్టిచెట్ల వినాయకులకు పూజలు..
- చెట్ల వద్దే నిమజ్జనం చేస్తున్న వైనం
- నీటికాలుష్య నివారణకు ఇతోధిక సేవ

జీవవైవిధ్యం, వినాయకచవితి పండుగను ఎందుకు జరుపుకొంటారు.. మట్టివిగ్రహాల ద్వారా కలిగే లాభాలు, వివిధ రసాయనాలతో తయారు చేసే విగ్రహాలవల్ల జరిగే నష్టాలు, మట్టి గణపతుల తయారీ విధానంపై తిరంగా ఫౌండేషన్ సభ్యులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతోపాటు, యువకులు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. పర్యావరణ కాలుష్యంపై పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తోంది.



నిమ్మచెట్టు పేరుతో మట్టి విగ్రహం

మట్టి విగ్రహాలనే ఎందుకు పూజించాలి..

‘భిన్నత్వంలో ఏకత్వం’ అన్నట్లు అన్నిదేశాల కంటే మనదేశంలో ఏది చేసినా ఓ గొప్పదనం ఉంటుంది. ఏ కల్చర్ ఫాలో అవుతున్నామో? ప్రతి దాని వెనుక ఒక సైంటిఫిక్ మెథడ్ ఉంటుంది. గ్రామాల్లో ఉండే రైతులు ఆగస్టులో చెరువులోంచి మట్టి తెచ్చి ఇంటికొక్కరు 21 ఔషధ మూలికలు, మొక్కలతో పూజించే వారు. 41 రోజుల తర్వాత వినాయకవిగ్రహంతోపాటు మొక్కలను చెరువులో నిమజ్జనం చేసే వారు. ఈ విధానంతో చెరువులో ఉండే జీవకోటికి ఆహారం లభించేది. ముఖ్యంగా ఎర్రలు (వానపాములు) ఈ ఔషధమొక్కలను తిని రైతుల వ్యవసాయ భూముల్లో విసర్జించేవి. దీని ద్వారా భూమికి ఎరువు లభించి పంటలు పండేవి.

108 మట్టి చెట్ల వినాయకులు..

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పర్యావరణ సమతుల్యం పాటించేలా ఆవుపేడ, చెరువుమట్టి మిశ్రమంతో మట్టివిగ్రహాలను తయారు చేసి గ్రామస్తులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వారం పదిరోజుల నుంచి సెలవు దినాల్లో చెరువులోకి వెళ్లి మట్టి, పశువుల కొట్టం వద్ద నుంచి ఆవు పేడను సమకూర్చి ఈ రెండు మిశ్రమాలతో 108 మట్టి వినాయకుల విగ్రహాలను తయారు చేశారు. ఒక్కో విగ్రహానికి ఒక్కో చెట్టు పేరు పెట్టి ఈ విగ్రహాలను పాఠశాలలో ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. ఈ విధానంతో గ్రామ యువకులు, ఇతర పాఠశాలలు, గ్రామాలకు ఓ చక్కటి సందేశాన్ని ఇచ్చేలా వినాయక నవరాత్రుల ఉత్సవాలు జరుపుకొంటున్నారు.

ఉపయోగాలు అనేకం..

ఆవుపేడ, చెరువులోని మట్టితో చేసిన వినాయక విగ్రహాలవల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గ్రామంలో ఉన్న యువకులు, ప్రజలు ఉన్న వనరులను ఉపయోగించుకోకుండా, పట్టణాలకు వెళ్లి వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడం ద్వారా వృథా ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంది. విద్యార్థులే చెరువుకు వెళ్లి మట్టిని తేవడం వల్ల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ, మన ఊరు మన చెరువులో భాగంగా పూడిక తీయడం, విద్యార్థులకు చెరువుతో ఉన్న సంబంధం పెంపొందుతుంది. దేశంలో మట్టి వినాయకులను తయారు చేసే ఏ ఒక్కరూ ఆవుపేడ కలుపరు. సకల దేవతలు ఆవులో నివసిస్తాయని పండితులు, పామరులు చెబుతుంటారు. మనం జరుపుకొనే ఈ పండుగలు, ఉత్సవాలు, ఆచారాలు, సంప్రదాయాల వెనుక ఏదో ఒక సైంటిఫిక్ మెథడ్ ఉంటుంది. అందులో భాగంగానే ఒక గ్రాము ఆవుపేడలో 300 కోట్ల సూక్ష్మజీవులుంటాయని. ఈ సూక్ష్మ జీవరాశులు భూమికి అవహించడంవల్ల భూసారం పెరుగుతుందని సెంటిఫిక్ మెథడ్ ద్వారా తెలుస్తోంది.

చెట్ల వద్దే నిమజ్జనం..

వినాయక నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు బొజ్జ గణపయ్య, తన భక్తుల శతకోటి పూజలను అందుకుంటాడు. తొమ్మిది రోజుల అనంతరం విగ్రహాలను గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. కానీ ఇక్కడి విద్యార్థులు మాత్రం ‘తిరంగా ఫౌండేషన్’ ఆధ్వర్యంలో గ్రామంలోని రహదారులకు ఇరువైపులా ఇటీవల నాటిన కొబ్బరి మొక్కల వద్దే విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. దీని ద్వారా మట్టిలో ఉండే లవణాలు, పేడలో ఉండే సూక్ష్మక్రిములతో మొక్కలు తొందరగా చెట్లుగా పెరిగే అవకాశం ఉంటుంది. 108 వినాయకవిగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయకుండా ఉండడంతో చెరువులను కాపాడుకోవచ్చనే సందేశం అందిస్తున్నారు. వివిధరకాల రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేసినట్లేయితే చెరువులు నాశనమై, నీరంతా భూమిలో ఇనుకడం మూలంగా ఉష్ణోగ్రత పెరిగి, వర్షాలు కురువకపోవడంతో పర్యావరణం దెబ్బతింటుందని విద్యార్థుల్లో మెదిలిన భావన. అందుకే విద్యార్థులు మట్టిచెట్ల వినాయకుల తయారీతో మహాకార్యానికి శ్రీకారం చుట్టారు.

మట్టివినాయకులను పూజించడమే శ్రేష్టం..



వివిధరకాల రసాయనాలతో వినాయక విగ్రహాలను పూజించడం, తద్వారా చెరువులో నిమజ్జనం చేయడం ప్రాణకోటికి పెనుముప్పు వాటిల్లుతోంది. మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించడంవల్ల పర్యావరణం, నీటి కాలుష్యం నివారించవచ్చు. రంగు రంగుల డిజైన్లతో చేసి విగ్రహాలను నిమజ్జనం చేయడంవల్ల నీటి కాలుష్యంతో రకరకాల వ్యాధులు సంక్రమిస్తాయి.

- స్నేహ, పదో తరగతి, చెంచల్‌చెర్వుపల్లి



పశువుల కొట్టం నుంచి ఆవుపేడను తీస్తున్న విద్యార్థులు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం..



పాఠశాలలో ప్రత్యేకంగా తిరంగా ఫౌండేషన్ మట్టివిగ్రహాలపై అవగాహన కల్పించారు. వారి స్ఫూర్తితో మట్టివిగ్రహాలవల్ల వాటిల్లే లాభనష్టాలపై ప్రజలకు వివరిస్తున్నాం. చెరువువల్ల ఉపయోగాలు తెలుసుకున్నాం. చెరువులు బతికించుకోవాలంటే అందరం మట్టి విగ్రహాలనే పూజించాలి. మేమే మట్టివిగ్రహాలను స్వయంగా తయారు చేసి అవగాహన కలిస్తున్నాం. మా ప్రయత్నం కొంత మందికైనా స్ఫూర్తిని ఇస్తుందని ఆశిస్తున్నాం. అందరం నీటి వనరులను కాపాడుకుంటేనే ఊరు బాగుపడుతుంది.

- రమణ, పదో తరగతి, చెంచల్‌చెర్వుపల్లి



చెరువు నుంచి మట్టిని తోడుతున్న విద్యార్థులు

Weekend

'వినాయకుడు-నేను-సెల్ఫీ

Villageలో వినాయకుడు


సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని అధిక శాతం ప్రజలు పర్యావరణ గణపతి విగ్రహాలను తమ మండపాల్లో.. ఇళ్లల్లో ప్రతిష్ఠించి 'శ్రీ గణనాథం భజామ్యహం.. శ్రీకరం అగ్రపూజ్య ఫలదం' అంటూ పూజలు చేస్తున్నారు. వీధివీధినా అందంగా అలకరించిన గణేశుడి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుడితో సెల్ఫీలు తీసుకుని 'సాక్షి'కి పంపారు


– సాక్షి, నెట్‌వర్క్


గండె సంతోశ్, సిద్దిపేట


పుల్కల్ నుంచి ఆంజనేయులు పంపిన చిత్రం


మెదక్‌మున్సిపాలిటీ: సరస్వతీ శిశుమందిర్ గణేశ్ మండలి


పంపిన వారు: చేర్యాల అంజని, సిద్దిపేట


చిన్నారులు, అమీన్‌పూర్, పటాన్‌చెరు


గణేశ్ ప్రతిమతో ఓ భక్తుడు


ఓంకార్ యూత్ అసోసియేషన్, సంగారెడ్డి


సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురం దేవాలయంలో 18 అడుగుల మట్టి వినాయకుడు


మెదక్‌రూరల్: మంబోజిపల్లిలో కొలువుదీరిన గణనాథుడు


గజ్వేల్‌రూరల్: సంగుపల్లిలో ప్రతిష్ఠించిన 22 అడుగుల గడ్డి గణపయ్య


మెదక్‌మున్సిపాలిటీ: పంచముఖి గణేశ్ మండలి ఆధ్వర్యంలో..


జెడ్పీహెచ్‌ఎస్, కోత్లాపూర్‌లో..


వంజరి నాగరాజు, సిద్దిపేట


బి.సన్నిహిత్, అక్షయ్, శివ్వంపేట


శివలీలమ్మ, ఎన్మెపల్లి, రాయికోడ్ మండలం


పంపినవారు: శివ్వ శ్రీనివాస్, సిద్దిపేట


అఖిల్ ఈశ్వర్‌రెడ్డి, బీరంగూడ, పటాన్‌చెరు


పంపిన వారు: మహేశ్ కుల్‌కర్ణి, జహీరాబాద్


మట్టి గణపయ్యను తయారు చేస్తూ ఓ చిన్నారి


ప్రభుత్వ పాఠశాల సిద్దిపేటలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహం


శ్రీయాంశ్, గజ్వేల్


ప్రవీణ్, నస్తీపూర్, హత్నూర మండలం


ఆదర్శ ఫ్రెండ్స్ యూత్, నంగునూరు


మట్టి గణపయ్యలతో భక్తుల పారవశ్యం


వడియారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు


ధనుష్, పటాన్‌చెరు


మట్టి వినాయకుడికి రంగులద్దుతున్న ఓ భక్తుడు


విశ్రుత్‌గౌడ్, సుశ్రుత్‌గౌడ్, జోగిపేట

ఆకట్టుకుంటున్న కరెన్సీ గణేశ్ మండపం

కుస్నూర్ గ్రామంలో యువజన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వినాయకుడి మండపాన్ని రూ.50, 20, 10 నోట్లతో అలంకరించారు. మండపం తయారీకి రూ.50 వేల విలువగల నోట్లను వినియోగించారు. – రాయికోడ్(అందోల్)



ఆదరణ.. అదరహో..

- 80 ఏళ్లుగా గణపయ్యకు ఉత్సవాలు
- నిజాం పాలనలోనూ కొనసాగిన వైనం
- మెదక్‌లో బాలభారత్ గణేష్ మండలి ప్రత్యేకత

మెదక్‌జోన్: నిజాం పాలన నిర్బంధంలోనూ వినాయకచవితి ఉత్సవాలను జరిపి.. హిందువుల మనోభావాలను నిలబెట్టిన ప్రత్యేకత మెదక్ పట్టణంలోని బాలభారత్ గణేష్ మండలికే దక్కుతుంది. నాటి నుంచి నేటి వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆనాడు నైజాం చేపట్టిన అనైతిక పాలనకు ఎదురొడ్డి నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు బట్టి కిష్టయ్య, కేవల్ శంకరయ్య, అంబాడి పాండు రంగం, ముక్క కృష్ణమూర్తి, ఆరుణార్తి విఠల్, బల్దె పెంటయ్య, రెడ్డిశెట్టి రవీందర్, చింతల కృష్ణమూర్తిలతోపాటు మరికొందరు బాలభారత్ గణేష్ మండలిగా ఏర్పడి 1938 నుంచి పట్టణంలోని కుమ్మరిగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతి ఏటా వినాయకచవితి సందర్భంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రులు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నా.. బాలభారత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు కొనసాగుతూనే ఉన్నాయి. స్వాతంత్ర్యం రాకముందు నిజాం నిర్బంధ పాలనలోనూ వినాయకుడి మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నైజాం అధికారుల కంటబడకుండా రాత్రి వేళ ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను కొనసాగించే వారు. నవరాత్రుల అనంతరం ఆనాటి అధికారుల కంట పడకుండా ఓ చిన్నపాటి తట్టలో బొజ్జ గణపయ్య మట్టివిగ్రహాన్ని పెట్టుకుని.. దారివెంట కొందరు కాపలా కాస్తుంటే.. మరికొందరు వెళ్లి చెరువులో నిమజ్జనం చేసే వారు. అంతటి నిర్బంధ సమయంలోనూ ఆది దేవునికి పూజలు చేసిన ఘనత కుమ్మరిగడ్డ బాలభారత్ గణేష్ మండలి దక్కింది. ఆనాడు మొదటగా ఏర్పాటు చేసిన వారిలో అత్యధికులు స్వాతంత్ర్య సమరయోధులు కావడం గమనార్హం. నేటికీ వారి పిల్లలు తల్లిదండ్రుల ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. తదనంతరం నేడు పట్టణంలో సుమారు 200 పైచిలుకు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మెదక్ పట్టణంలో మొదటిసారిగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసింది ఎవరంటే కుమ్మరిగడ్డ బాలభారత్ గణేష్ మండలి అనే అందరూ చెబుతారు. ఇప్పటికీ 9 రోజులపాటు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనాటి నుంచి సంప్రదాయంగా వస్తోంది. ఎంతో ప్రాముఖ్యతగల ఈ హనుమాన్ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల అనంతరం ప్రతి ఇంటికీ ప్రసాదం పంపడం ప్రత్యేకత. దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించే దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను సైతం నిర్వహిస్తుంటారు. ఈ కుమ్మరిగడ్డ వీధిలోని అనాది దేవాలయంలో వేంకటేశ్వరస్వామి, సత్యనారాయణ, ఆంజనేయస్వామి, సంతోషిమాత, నవగ్రహాలతోపాటు సకల దేవతలు ఇక్కడ కొలువయ్యారు. ప్రతి శ్రావణమాసం, మహాశివరాత్రి సమయంలో పెద్దఎత్తున ఉత్సవాలు కొనసాగుతాయి. మెదక్ పట్టణానికి చెందిన అత్యధిక ప్రజలు కుమ్మరిగడ్డ బాలభారత్ గణేష్‌మండలి వారు ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనడం అనవాయితీగా వస్తోంది.



1996లో బాలభారత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం (ఫైల్)



ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



కుమ్మరిగడ్డ వీధిలోని పురాతన హనుమాన్ ఆలయం

గణేశ్ మండపాల వద్ద నిఘా పెంచాం

ప్రత్యేక బలగాలను రంగంలోకి దించాం • అసాంఘిక శక్తుల చర్యలను అరికడతాం • నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు

సంగారెడ్డిక్రైం: వినాయకచవితి, బక్రీద్ పండుగల సందర్భంగా సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల శాంతిభద్రతల విషయంపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డితో ప్రత్యేక ఇంటర్వ్యూ..

సాక్షి: శాంతిభద్రతల విషయంలో మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్పీ: శాంతిభద్రతలపై సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. సంగారెడ్డి జిల్లాకు 429, సిద్దిపేటకు 350 మంది స్పెషల్ ఫోర్స్‌ను రంగంలోకి దించాం.

సాక్షి: భద్రత బలగాలను ఎక్కడెక్కడ మోహరించారు?

ఎస్పీ: సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్, పటన్‌చెరువు, నారాయణఖేడ్, సదాశివపేట, సంగారెడ్డి, కంగ్టి, సిదిపేట జిల్లాలో గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాక, తొగుట, సిద్దిపేట ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత చర్యలు చేపట్టాం.

సాక్షి: మండపాలవద్ద సౌండ్ విషయంపై ఎలాంటి నిబంధనలు ఉన్నాయి?

ఎస్పీ: గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు డీజే సౌండ్ పెట్టవద్దని ముందుగానే సమాచారం ఇచ్చాం. ఇతరులకు ఇబ్బంది కలగకుండా చిన్నగా సౌండ్ ఏర్పాటు చేసుకోవచ్చు.

సాక్షి: వినాయక నవరాత్రి ఉత్సవాలు, బక్రిద్ ఒకేసారి రావడంతో భద్రతాపరంగా ఎలాంటి చర్యలు చేపట్టారు?

ఎస్పీ: వినాయకచవితి, బక్రీద్ పండుగల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అనేక చర్యలు చేపట్టాం. పోలీస్‌స్టేషన్ల పరిధిలో శాంతి కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం.

సాక్షి: సోషల్ మీడియాలో వచ్చే పుకార్లపై ప్రజలకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు?

ఎస్పీ: సోషల్ మీడియాతో ఓ వైపు లాభం, మరో వైపు నష్టం వాటిల్లుతోంది. అసాంఘిక శక్తులు తప్పుడు పోస్టులు చేసినా, రెచ్చగొట్టే ప్రసంగాలు పెట్టిన వెంటనే పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయాలి. దానిపై వెంటనే చర్యలు తీసుకుంటాం.



చంద్రశేఖర్‌రెడ్డి

సాక్షి: జిల్లాలో ఎన్ని వినాయక మండపాలకు అనుమతి ఇచ్చారు?

ఎస్పీ: సిద్దిపేట జిల్లాలో 1,877, సంగారెడ్డి జిల్లాలో 3,,506 మండపాలకు అనుమతులు ఇచ్చాం.

సాక్షి: నిమజ్జనం రోజు ఇబ్బందులు కలకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

ఎస్పీ: ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే నిమజ్జనం చేసే ప్రాంతాల్లో పోలీసు బందోబస్తుతో ఏర్పాటు చేస్తాం.

భక్తి శ్రద్ధలతో నిమజ్జనాలు జరుపుకోవాలి. చెరువుల్లో నిమజ్జన సమయాల్లో చిన్నపిల్లలను రానీయవద్దు. నిమజ్జన వాహనాల డ్రైవర్లు మద్యం సేవించకుండా నిర్వాహకులు తగిన జాగ్రతలు తీసుకోవాలి.

సాక్షి: ట్రాఫిక్ విషయంలో ఎలాంటి జాగ్రతలు తీసుకుంటున్నారు?

ఎస్పీ: అన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేస్తున్నాం. గణపతులు నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ముందస్తుగానే బారికేడ్లు ఏర్పాట్లు చేస్తాం. ఎప్పటికప్పుడు పోలీసుల నిఘా ఉంటుంది.

గ్యాస్ సిలిండర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు

బీదర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు



తీవ్రంగా గాయపడి బీదర్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న సునీత




గాయపడిన రాధాదేవి, నగేష్

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని నాగులకట్ట కాలనీలో నివాసం ఉంటున్న అల్లాడి నగేష్ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు నగేష్ కథనం ప్రకారం... శుక్రవారం రాత్రి నగేష్ ఇంట్లో అద్దెకుంటున్న సంజయ్‌శర్మ భార్య రాధాదేవి వంట చేసేందుకు గదిలోకి వెళ్లింది. సిలిండర్‌లో గ్యాస్ అయిపోవడంతో కొత్త సిలిండర్ బిగించేందుకు మూతను తీసింది. పెద్ద శబ్ధంతో గ్యాస్ బయటకు వచ్చింది. గ్యాస్ తాకిడికి ఇంటి పైభాగంలోని రేకులు తొలగిపోయాయి. ఇంట్లో గ్యాస్ విస్తరించడంతో పూజ గదిలోని దీపం కారణంగా ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. రాధాబాయి కేకలు వేయడంతో పక్కనే ఉన్న నగేష్ కుమార్తె సునీత విషయం గమనించి సిలిండర్‌కు మూతపెట్టింది. ఈ క్రమంలో ఆమెకు మంటలు అంటుకోవడంతో కేకలు వేసింది. నగేష్, మరో కుమార్తె సుమన వెళ్లగా వారికీ గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వీరిని వెంటనే జహీరాబాద్‌లోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సునీతకు చేతులు, కాళ్లు, వీపు భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను బీదర్‌లోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నగేష్‌కు రెండు కాళ్లకు, చేతికి, రాధాదేవి చేతికి తీవ్ర గాయమైంది. వీరంతా బీదర్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. బాధితులు ఇండేన్ గ్యాస్ ప్రతినిధులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వామ్మో.. డయేరియా



సిద్దాపూర్ పాఠశాలలో చికిత్సపొందుతున్న బాధితులు



పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

బెంబేలెత్తిన సిద్దాపూర్

- పదుల సంఖ్యలో బాధితులు
- 100 మందికి సోకిందంటున్న తండావాసులు
- 12 మందికే అంటున్న అధికారులు
- గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

కోహీర్(జహీరాబాద్): మండలంలోని మారుమూల గిరిజన తండా సిద్దాపూర్ ప్రజలు డయేరియాతో బెంబేలెత్తిపోయారు. పదుల సంఖ్యలో ప్రజలు డయేరియా బారిన పడి అస్వస్థతకు గురయ్యారు. 100 మంది బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తండావాసులు తెలియజేస్తున్నారు. మూడు రోజుల్లో కేవలం 12 మంది మాత్రమే డయేరియాతో బాధపడుతున్నారని వైద్యాధికారులు పేర్కొంటున్నారు. కర్ణాటక సరిహద్దును ఆనుకొని ఉన్న సిద్దాపూర్ తండాలో గురువారం కొందరు వాంతులు, విరేచనాలకు గురయ్యారు. బాధితులను చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం మరికొందరు అస్వస్థతకు గురవ్వడంతో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి గ్రామంలో మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. పైపులైన్ లీకేజీలను అరికట్టారు. వైద్యారోగ్య శాఖ అధికారులకు సమాచారం అందించారు. పాఠశాలలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శనివారం సైతం పలువురు వాంతులు, విరేచనాలతో శిబిరంలో చేరారు. శనివారం మధ్యాహ్నం జిల్లా వైద్యాధికారి మోజీరామ్‌రాథోడ్ తండాను సందర్శించారు. మండల వైద్యాధికారికి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

తాగునీరు కలుషితమై..

సిద్దాపూర్‌లో డయేరియా ప్రబలడానికి ప్రధాన కారణం తాగునీటి కలుషితమేనని భావిస్తున్నారు. గ్రామానికి తాగునీరు సరఫరా చేస్తున్న ట్యాంకును సకాలంలో శుభ్రం చేయడం లేదని తండావాసులు ఆరోపించారు. తండాలో పలుచోట్ల పైపులైన్ పగిలి మురుగు పైపుల్లోకి చేరుతోందన్నారు. వాల్వ్‌ల వద్ద తాగునీరు కలుషితమవుతోందన్నారు. ఒకచోట పందికొక్కులు పైపులైన్‌ను కొరికి వేయడంతో మురుగు పైపుల్లోకి చేరడాన్ని గుర్తించారు. మంచినీటి కుండల్లో సైతం పురుగులు ఉండటాన్ని తండావాసులు గుర్తించారు. కాచి వడపోసిన నీటిని తాగాలని వైద్య సిబ్బంది సూచించారు.

అధికారులు రాలేదు

తండాలో పలువురు డయేరియా బారిన పడి అస్వస్థతకు గురైతే రెండురోజుల వరకు అధికారులు రాలేదని తండావాసులు తెలిపారు. ఇద్దరు ఏఎన్ఎంలు మాత్రమే వైద్య శిబిరంలో చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో సరైన సౌకర్యాలు కరువై ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

అదుపులో డయేరియా

సిద్దాపూర్ తండాలో డయేరియా అదుపులోనే ఉందని మండల వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. తండాలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి బాధితులకు చికిత్సలు అందిస్తున్నామని అన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొందరు భయంతోనే శిబిరానికి వస్తున్నారన్నారు. మరికొందరు ఇతర రుగ్మతలతో వచ్చారన్నారు. మూడు రోజుల్లో కేవలం 12 మందికి మాత్రమే డయేరియా సోకిందని తెలిపారు.

బతుకమ్మ చీరల పంపిణీకి ప్రణాళికలు రూపొందించండి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జేసీ తదితరులు

కొండాపూర్(సంగారెడ్డి): బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లాలో చీరలు పంపిణీ చేసేందుకు గ్రామాల వారీగా కార్యాచరణ, ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సచివాలయం నుంచి శనివారం బతుకమ్మ చీరల పంపిణీ ఏర్పాట్లపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం మొత్తం సుమారు కోటికి పైగా చీరలు పంపిణీ చేసేందుకు కలెక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సెప్టెంబర్ 18,19వ తేదీల్లో తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ బతుకమ్మ చీరలను అందించాలనీ సూచించారు. ఇంకా చీరలను పంపిణీ చేయాల్సి ఉంటే మిగిలిన వాటిని సెప్టెంబర్ 20వ తేదీ వరకు పంపిణీ చేయాలన్నారు. టెస్కో నుంచి వచ్చే స్టాక్‌ను భద్రపరిచేందుకు జిల్లాల వారీగా గోడౌన్లను గుర్తించాలన్నారు. ఏదైనా కారణాలతో మహిళ బతుకమ్మ చీరను తీసుకోని పక్షంలో ఆమె భర్తకు గానీ, తల్లికి గానీ అందజేయాలన్నారు. చీరలను చౌకధరల దుకాణాల జాబితా ఆదారంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గోడౌన్ల విషయంలో అధికారులు ప్రభుత్వ భవనాలనే గుర్తించాలన్నారు. చీరలు తీసుకునే మహిళలు తమ వెంట ఆధార్‌కార్డు కానీ మరేదైనా గుర్తింపు కార్డు గానీ చూపించి చీరలను తీసుకోవాలన్నారు. చీరలను పంపిణీ చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి సరైన శిక్షణ అందించాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్‌కణ్ణన్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాకు సంబంధించి జీహెచ్ఎంసీ పరిధిలోకి కొన్ని ప్రాంతాలు వస్తాయని, ఆ మేరకు పట్టణ ప్రాంతాల్లోనూ చీరలు పంపిణీ చేసేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో జేసీ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నెత్తుటి మరకలకు 69 సంవత్సరాలు

- బైరాన్‌పల్లిలో జలియన్‌వాలాబాగ్‌ను మించిన నరమేధం
- రజాకార్ల దాడిలో 118 మంది గ్రామస్తుల బలి



బైరాన్‌పల్లి బురుజు వద్ద నిజాం రజాకార్లకు ఎదురొడ్డిన వీరులు(ఫైల్)

శవాల చుట్టూ బతుకమ్మ ఆట

బతుకు భయంతో పరుగులు పెడుతున్న మహిళలను వెంటాడి పట్టుకున్నారు. అనేక మంది మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారు. గుట్టలుగా పడి ఉన్న శవాల చుట్టూ మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆటలు ఆడించి కసి తీర్చుకున్నారు. ఈ ఉదంతంలో గ్రామస్తులు 118 మంది వీరామరణం పొందారు. నిజాం రజాకార్లు 25 మంది మృతి చెందారు.

మద్దూరు(హుస్నాబాద్): జలియన్‌వాలాబాగ్ దురంతాన్ని తలపించిన వీరాబైరాన్‌పల్లి నెత్తుటి చరిత్రకు ఈ నెల 27వ తేదీతో 69 ఏళ్లు నిండాయి. రజాకార్ల పాశవిక దాడులను ఎది రించి పోరాడిన బైరాన్‌పల్లి వీరుల ప్రాణత్యాగం మరువలేనిది. బైరాన్‌పల్లి మాతృ భూమి విముక్తి కోసం 118 మంది యోధులు నేలకొరిగారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తుండగా నిజాం రాజు గుప్పిట్లో ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం రజాకార్ల దురాగతాలకు బలై బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీసింది. నాటి నెత్తుటి మరకలకు నేటితో 69 ఏళ్లు... అది 1948 ఆగస్టు 27వ తేదీ వేకువజామున 4 గంటల ప్రాంతం. నిజాం సైన్యాధిపతి ఖాసీం రజ్వీ సైనికులు(రజాకార్లు) గ్రామంలో త మకు జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకునేందు కు 1,200 మంది సైన్యంతో అర్ధరాత్రి 12 గంటలకు పది ట్రక్‌లతో జనగామ నుంచి బయలుదేరారు. రాత్రి 2 గంటలకు లద్నూర్ గ్రామానికి చేరుకొని 3 గంటలకు బైరాన్‌పల్లి గ్రామాన్ని నలు దిక్కులా చుట్టు ముట్టారు. తెల్లవారుజామున 4 గంటలకు ఉల్లెంగల(వడ్ల) నర్సయ్యను గ్రామం చివరకు బహిర్భూమికి వెళ్లడంతో మాటువేసిన రజాకార్లు పట్టుకున్నారు. గ్రామంలోని బురుజు వద్దకు దారి చూపాలని వెంట పెట్టుకొని వ స్తుండగా వారిని నెట్టేసి రజాకార్లు గ్రామాన్ని చుట్టుముట్టారంటూ పెద్దగా కేకలు వేస్తూ పరుగులు పెట్టాడు. దళ కమాండర్ ఇమ్మడి రాజిరెడ్డి ప్రజలంతా తగిన రక్షణలో ఉండాలని కోరుతూ నగారా మోగించారు. గ్రామస్తులంతా బురుజు వద్ద గడీలోకి పరుగులు తీశారు. యువకులు గ్రామానికి నాలుగు వైపులా కాపు కాసి శత్రువులను గ్రామంలోకి రాకుండా చూడాలని హెచ్చరికలు జారీ చేశారు. గ్రామాన్ని చుట్టుముట్టిన రజాకార్లను తరిమి వేయడానికి బురుజు పైనుంచి కాల్పులు ప్రారంభించారు. గ్రామస్తులు ఏవైపు నుంచి కాల్పులు జరుపుతున్నారో చూసి రజాకార్లు కూడా కాల్పులు ప్రారంభించారు. కాల్పులు కొనసాగుతున్న సమయంలో బురుజు పైనున్న మందుగుండు సామగ్రిలో నిప్పు రవ్వలు ఎగిసిపడ్డాయి. మందుగుండు సామగ్రి పేలి బురుజుపై ఉన్న వారు నేలకొరిగారు. బురుజుపై నుంచి కాల్పులు ఆగిపోవడంతో రజాకార్లు గ్రామంలోకి చొరబడి దొరికిన వారిని దొరికినట్లు చంపారు. ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ... బురుజుపైనున్న కొందరిని కిందకు దింపి వరుసగా నిల్చోబెట్టి దారుణంగా కాల్చి చంపి రక్తదాహాన్ని తీర్చుకున్నారు. గ్రామం మొత్తాన్ని వల్లకాడుగా మార్చారు.

పోరాటానికి గుర్తింపు కరువు

మాతృభూమి విముక్తి కోసం రజాకార్లతో వీరోచిత పోరాటం చేసి నేలకొరిగిన అమరుల త్యాగాలను గత ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. స్వాతంత్ర్య పోరాట సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఘటనను మించిన బైరాన్‌పల్లి పోరాటాన్ని ప్రభుత్వాలు పాఠ్యాంశాల్లో చేర్చకపోవడం శోచనీయమని సర్పంచ్ బర్మ రాజమల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో నేటికీ ఆ కుటుంబాలు దయనీయ పరిస్థితిలో కాలం వెల్లదీస్తున్నాయి. నాటి పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధులకు నేటికీ పెన్షన్ అందడం లేదు. స్వరాష్ట్రం కోసం సాగిన తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన వీర బైరాన్‌పల్లి పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని పలువురు కోరుతున్నారు.

ప్రాణాలను అడ్డుపెట్టి..

దొంగ దెబ్బ తీసేందుకు రజాకార్లు గ్రామంలోకి ప్రవేశించడానికి ప్రయత్నం చేశారు. ప్రాణాలను అడ్డుపెట్టి రజాకార్ల కీచక చర్యలను ఎదుర్కొన్నాం. నేటికీ... ఆ నాటి రజాకార్ల దుశ్చర్యలు కళ్ల ముందు కదిలాడుతున్నాం.

- చల్లా చంద్రారెడ్డి, సమర యోధుడు

పర్యాటక కేంద్రంగా..



నిజాం సైన్యాధిపతి ఖాసీం రజ్వీ పైశాచిక దాడులను ఎదుర్కొని దేశంలోనే చరిత్ర సృష్టించి... ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలిచిన వీరా బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వం ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలి.

- బర్మ రాజమల్లయ్య, సర్పంచ్



మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
అర్జున్‌రెడ్డి: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి



లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధికి సంబంధించి రూ.8,17,500 చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

-సదాశివపేట(సంగారెడ్డి)

న్యూస్ బాక్స్

జేసీబీతో కాలువలు శుభ్రం



సదాశివపేట: మున్సిపల్ పరిదిలోని ప్రధాన మురుగు కాలువలను జేసీబీ సహాయంతో యుద్ధ ప్రతిపాదికన శుభ్రం చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్‌ఆబ్‌కాన్ తెలిపారు, శుక్రవారం నుంచి శనివారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకుని పట్టణంలోని పలు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్‌లు పర్యవేక్షించారు.

సబ్సిడీ విడుదల చేయాలి



సంగారెడ్డి టౌన్ : ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ విడుదల చేయాలని, నిరుపేద దళితులకు మూడెకరాల భూమిని త్వరితగతిన ఇప్పించాలని జిల్లాలో యూనిట్లను పెంచుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణం మంజూరు చెయ్యాలని తెలంగాణ అంబేడ్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర ఎండీ లచ్చు రామ్ భూక్యాను కోరారు. శనివారం సంగారెడ్డి పర్యటనలో భాగంగా స్థానిక ఐబీలో జగన్ తదితరుల వినతిపత్రం అందజేశారు. సమితి సభ్యులు దుర్గాప్రసాద్, విల్సన్, సురేష్, విష్ణు, శ్రీకాంత్ ఉన్నారు.

కొనసాగుతున్న నిరసనదీక్షలు

కొండాపూర్(సంగారెడ్డి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శనివారం నాటికి 11వ రోజుకు చేరింది.

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి



సంగారెడ్డి:లాల్‌బాగ్ గణేషుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పోతిరెడ్డిపల్లిలో..



మారేపల్లిలో..



సదాశివపేటలో..

సంగారెడ్డి టౌన్ : పట్టణం లో శుక్ర వారం ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయకచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు పట్టణ పరిధిలోని 31 వార్డులలో ప్రధాన కూడళ్లు , వీధుల్లో , యూత్ అసోసియేషన్లు భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో 201 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు . ఏడు దశాబ్దాలకు పైగా పండుగను నిర్వహిస్తున్న మాధవ నగర్ వడ్డే వీర హనుమాన్ మందిర్ గణనాధుడు లాల్‌భాగ్ గణేశుడిగా ఈసారి దర్శనమిచ్చారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆభరణాలతో గణనాథుడికి పూజలు నిర్వహించారు . గంజి మైదానంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 21 అడుగుల మట్టి గణపతి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . శివాజీ నగర్ లో నిర్వహించిన మండపం లో మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు వినాయక పూజలు చేశారు . జిల్లా పోలీస్ కార్యాలయం ప్రక్కన గల పోలీస్ క్వార్టర్స్ లోకాలని వాసులు గణపతిని ప్రతిష్టించగా జిల్లా ఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు చైతన్య యువజనసంఘం నేతృత్వంలో 21 అడుగుల భారీ ఎత్తైన వినాయక విగ్రహాన్ని ఏరోపాటు చేశారు ఎక్కడ ఏర్పాటు చేసిన 55 అడుగుల వినాయక మండపం ఆకట్టుకుంటోంది .డీఎస్పీ తిరుపతన్న , ఆ సంఘం గౌరవ అధ్యక్షులు రాజ శేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు . పట్టణ పరిధిలోని వైకుంఠ పురం లో 18 అడుగుల గణనాధుడు కొలువు తీరుగా ఆలయ ప్రధానార్చకులు వరదాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .

సంగారెడ్డి రూరల్: పోతిరెడ్డిపల్లిలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో గణేషుడి విగ్రహానికి గ్రామ సర్పంచ్ సుమంగళిచంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు,వార్డు సభ్యులు హేమలతదశరథ్‌రెడ్డి, నాయకులు జగ్గరి రామకృష్ణారెడ్డి,మున్నూరి శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో ఏర్పాటు చేసిన విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొండాపూర్(సంగారెడ్డి):వినాయకచవితి సందర్భంగా మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో గల హనుమాన్ మందిర్ యువకులు వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.

Zone Guide

నేటినుంచి మహాసభలు

సంగారెడ్డి రూరల్: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల జాతీయ వేదిక ద్వితీయ మహాసభలు ఆది, సోమవారాల్లో నిర్వహించనున్నట్లు వేదిక ప్రధాన కార్యదర్శి అడివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం సంగారెడ్డి చౌరస్తా వద్ద బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు పాల్గొంటారన్నారు.సోమవారం పోతిరెడ్డిపల్లిలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో ప్రతినిధుల సభను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు జీఎన్ నాగరాజు పాల్గొంటారని తెలిపారు.

నూతన పెన్షన్‌ను రద్దు చేయాలి

సదాశివపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర నాయకుడు పోల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 1న సా మూహిక సెలవు పాతపెన్షన్ దీక్ష వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి అంజన్‌కుమార్, మండల అధ్యక్షుడు శివశంకర్ పాల్గొన్నారు,

సమస్యలు పరిష్కరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలనీ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంగారెడ్డిలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 28న అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాను నిర్వహిస్తామన్నారు.

ఇంటర్వ్యూ

అంశం:సాక్షరభారత్



నాగయ్య
కోఆర్డినేటర్

ప్రశ్న:సంగారెడ్డి పూర్వ మండలంలో ఎన్ని సాక్షర భారత్ కేంద్రాలు ఉన్నాయి?
జవాబు: 27 గ్రామ పంచాయతీలకు గానూ 27 సాక్షర భారత్ కేంద్రాలు వున్నాయి
ప్రశ్న: ఎంతమంది గ్రామ కోఆర్డినేటర్లు ఉన్నారు?
జవాబు: 54 మంది గ్రామ కోఆర్డినేటర్లకు గాను ప్రస్తుతం 50 మంది మాత్రమే పని చేస్తున్నారు.
ప్రశ్న: ఎంతమంది వయోజనులకు విద్యను అందిస్తున్నారు?
జవాబు: గ్రామ పంచాయతీకి వంద మంది చొప్పున వయోజనులకు విద్యను అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం.
ప్రశ్న: సాక్షర భారత్ విద్యా కేంద్రాల్లో ఎలాంటి విద్యను నేర్పిస్తున్నారు?
జవాబు: వయస్సుతో నిమిత్తం లేకుండా వయోజనులందరికీ చదవడం, రాయడం, రెండంకెల కూడికలు, తీసివేతలను నేర్పిస్తాం.
ప్రశ్న: కేంద్రాల్లో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా?
జవాబు: మొదటి, రెండవ వాచకాల కథల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి
ప్రశ్న:కేంద్రాలకు వచ్చే వయోజనులకు పరీక్షలు నిర్వహిస్తారా?
జవాబు: ఏడాదికి రెండుసార్లు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షను నిర్వహిస్తాం.ఇటీవలే నిర్వహించిన పరీక్షకు మండంలో 330 మంది వయోజనులు హాజరయ్యారు.

–సంగారెడ్డి రూరల్

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝూ

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	**స్థాపించిన సంవత్సరం**
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS



BANK POs, Clerks & Groups

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble
8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:

8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నానా్న చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది







పారిశుద్ధ్య సమస్యను తొలగించాల్సిన వారే సమస్యను సృష్టిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో ఇళ్ల మధ్యలో బావి ఉంది. మున్సిపల్ సిబ్బంది సేకరించిన చెత్తను ఇందులోనే వేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

ఊరటనిచ్చిన వర్షం

జహీరాబాద్: జహీరాబాద్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షం రైతులకు ఎంతో ఊరటనిచ్చింది. గతవారం రోజులకు పైగా వర్షాలు లేక పోవడంతో రైతులు ఎదురూ చూస్తూ వచ్చారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం ఖరీఫ్ పంటలకు ఎంతో మేలు చేసినట్లయిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల్లో వర్షం కురిసింది. ఖరీఫ్ కింద సాగులో ఉన్న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, మినుము, చెరకు, అరటి, బొప్పాయి పంటలకు ఎంతో మేలు చేసినట్లయిందంటున్నారు. జహీరాబాద్ పట్టణంలో 9.5 సెం.మీ మేర వర్షం పడింది. పక్కనే ఉన్న కోహీర్ మండలంలో 5.6 సెం.మీ, ఝరాసంగం మండలంలో 3.2 సెం.మీ, న్యాల్‌కల్ మండలంలో 2.4 సెం.మీ మేర వర్షం పడింది. వర్షం ఆయా మండలాల్లోని రైతులకు ఎంతో సంతోషాన్ని నింపింది. వర్షం వల్ల చేతికి అంది వచ్చిన పెసర పంటకు మాత్రం కొంత నష్టం కలిగించింది. వాగుల పక్కన ఉన్న పొలాల్లో అక్కడక్కడ నీరు నిలిచింది. ముఖ్యంగా చెరకు తోటల్లో నీరు వచ్చి చేరింది. వర్షం వల్ల యువకులు అక్కడక్కడ కాలువల్లో చేపలు పట్టడం కనిపించింది. వర్షం మూలంగా జహీరాబాద్ పట్టణం, పట్టణ శివారుల్లో ఉన్న పలు వెంచర్లలో వరద నీరు వచ్చి నిలిచింది. దీంతో వెంచర్లు చెరువులను తలపించాయి.



చెరకు తోటలో నిలిచిన వర్షం నీరు



పట్టణ శివారులో చేపలు పడుతున్న యువకులు

వర్షంతో పంటలకు మేలు



రాత్రి నుంచి పడుతున్న వానతో పంటలకు చాలా మేలు జరిగింది. జూన్ నెలలో వానలు బాగా పడడంతో పంటలను సాగు చేసుకున్నాం. నేను 20 ఏకరాల్లో చెరకు, 6 ఏకరాల్లో పత్తితో పాటు పేసర, మినుము పంటలను సాగు చేసుకున్నాను. గత కొన్ని రోజుల నుంచి వాన లేక పంటలు కొంత మేర దెబ్బతింది. నిన్న రాత్రి నుంచి వాన బాగా పడింది. చెరకు, పత్తి పంటలకు మేలు జరిగింది.

– సూర్‌రెడ్డి, రైతు, న్యాల్‌కల్ మండలం

న్యూస్ బాక్స్

బీజేపీ కన్వీనర్‌గా శ్రీనివాస్‌గౌడ్



సత్కరిస్తున్న పార్టీ నాయకులు

జహీరాబాద్: జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్‌గా ఎం.శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి అందజేశారు. సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు శ్రీనివాస్‌గౌడ్‌కు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, పూల సంతోష్, బక్కయ్యగుప్త, వెంకట్, బాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్, రమేష్‌గౌడ్, వేణు, వరుణ్, లడ్డు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో డబుల్ ఇళ్లా?

మాజీ కౌన్సిలర్ ఆమన్‌గౌరి

జహీరాబాద్:

జహీరాబాద్ మున్సిపాలిటీలో నిర్మించనున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను వివాదం లేని ప్రాంతంలో నిర్మించాలని మాజీ కౌన్సిలర్ ఆమన్‌గౌరి కోరారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం అధికారులు ప్రతిపాదించిన స్థలం వివాదాస్పదంగా ఉందన్నారు. చైర్‌పర్సన్, వారి బంధువుల పేరిట ప్లాట్లు ఉన్నాయని, అంతే కాకుండా మాజీ చైర్మన్ బంధువుల పేరిట కూడా ప్లాట్లు ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని దక్కించుకునేందుకు కొందరు నేతలు ఈ స్థలాన్ని ఇండ్ల నిర్మాణం కోసం ప్రతిపాదించారని ఆయన విమర్శించారు. ఐడీఎస్‌ఎంటీకి సంబంధించి అన్ని సర్వే నెంబర్లపై వివాదం ఉందన్నారు. ప్లాట్లన్నింటిని రద్దు చేసి తాజాగా కేటాయింపులు చేయాలన్నారు. వివాదంలో ఉన్న భూమిలో నిర్మాణాలు చేపడితే కోర్టు తీర్పును ఉల్లంఘించినట్లవుతుందన్నారు. ఇందుకు బదులు బీదర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న 10 ఎకరాల స్థలంలో ఇండ్లనిర్మాణాలు చేపట్టాలని ఆయన సూచించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

చట్టాలపై అవగాహన ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి నీరజ

జహీరాబాద్ టౌన్: చట్టాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగిఉండాలని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి నీరజ పేర్కొన్నారు. మొగుడంపల్లి మండలంలోని ధనసిరి ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదవాలని, చదువుతోనే మంచి భవిషత్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జడ్జి పలు చట్టాల గురించి వివరించారు. బాల్యవివాహాలను చేయరాదని తల్లిదండ్రులను కోరారు. బాల్యవివాహాల వల్ల అనేక అనర్థాలు ఉన్నాయన్నారు. కొంత మంది బాల్యవివాహాలను చేస్తున్నారని, చట్టం దృష్టిలో నేరమన్నారు. మహిళలను వేధిస్తే షీటీంలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బస్వరాజ్, పాఠశాల హెచ్‌ఎం రాజేందర్‌రావు, సర్పంచి అరుణరెడ్డి, ఉపాధ్యాయులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు. పాఠశాల టీచర్లు ఆమెను సన్మానించారు.



జడ్జి నీరజను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్‌కేపీ ఆధ్వర్యంలో శ్రమదానం

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రమైన ఝరాసంగం చర్చి ఆవరణలో పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కల్ని ఆర్‌కేపీ సంఘం యువకులు తొలగించారు. కార్యక్రమంలో ఆర్‌కేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, మండల అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, సభ్యులు నర్సిములు, పింటు, సాలోమన్, సంగమేశ్వర్, చిన్న, విజయకుమార్, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వీఆర్‌ఏలను ఆదుకోవాలి



జహీరాబాద్ టౌన్: విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్(వీఆర్‌ఏ)లకు డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలి. చాలీ చాలని వేతనంతో ప్రజలకు సేవలు అందిస్తున్న తగిన ఫలితం దక్కడం లేదు. సొంత ఇళ్లు లేని వీఆర్‌ఏలు ఉన్నారని, వారందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వీఆర్‌ఏలకు ఇళ్లను మంజూరు చేయిస్తామని హామీ కూడా ఇచ్చింది. జహీరాబాద్ ప్రాంతంలో నిర్మించనున్న ఇళ్లలో వీఆర్‌ఏలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

– నాగరాజ్, వీఆర్‌ఏ, జహీరాబాద్

గోడ కూలి మూడు పశువుల మృతి

మూడు దూడలకు గాయాలు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా మామిడ్గి గ్రామంలో రేకుల షెడ్ గోడ కూలి రెండు గేదేలు, ఒక ఆవు మృతి చెందగా మరో మూడు దూడలు గాయపడ్డాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారు జాము వరకు వర్షం కురిసింది. అయితే రాత్రి 10 గంటల నుంచి 12 గంటల వరకు భారీ వర్షం కురిసింది.భారీ వర్షానికి మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో గేదేలు మృతి చెంది రూ.2.50లక్షల మేర నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు జగనాథ్ రెడ్డికి ఇంటి సమీపంలో రేకుల షెడ్‌లో రాత్రి గేదేలు, ఆవులు, దూడలను కట్టేశాడు. భారీ వర్షం కారణంగా షెడ్ సమీపంలో గల గోడ వర్షానికి బాగా తడిసి రేకుల షెడ్‌పై పడింది. దీంతో రేకుల షెడ్ పూర్తిగా కూలిపోయి పశువులపై పడింది. రేకులు, రాళ్లు మట్టి పశువులపై పడడంతో ఆవి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాయి. పక్కనే ఉన్న మరో మూడు దూడలు గాయపడ్డాయి.విషయం తెలుసుకున్న తహసీల్దార్ దశరథ్‌సింగ్ శనివారం ఉదయం గ్రామానికి చేరుకొని పరిస్థితిని రైతు జగనాథ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నాడు. ఆర్‌ఐ బస్వరాజ్, మిర్జాపూర్(బి) పశు వైద్యాధికారి మౌనిక తదితరులు ఉన్నారు. బసంత్‌పూర్, మామిడ్గి, రాజోల, కల్బేమల్ తదితర గ్రామాల్లో 4.3 సెంటీ మీటర్ల వర్షం నమోదు కాగా న్యాల్‌కల్, ముంగి, టేకూర్, అత్నూర్, డప్పూర్, మల్గి, మిర్జాపూర్(ఎన్) గ్రామాల్లో 2.4 సెంటీ మీటర్ల వర్షం కురిసింది.

12
మన జహీరాబాద్
సాక్షి సంగారెడ్డి
ఆదివారం । ఆగస్టు । 27 । 2017

వెండితెర



లై: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
ఆర్జున్‌రెడ్డి: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానకి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

గార్డెన్ దొరకు ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్:

జహీరాబాద్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన జీబీ గార్డెన్ దొరకు ఘనంగా నివాళులు అర్పించారు. గార్డెన్ వర్థంతి పురస్కరించుకుని అల్లీపూర్ మెథడిస్టు చర్చి వద్ద గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ అమెరికాకు చెందిన జీబీ గార్డెన్ జహీరాబాద్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి బాటలు వేశారన్నారు. వెనుకబడిన జహీరాబాద్‌లో ఉన్నతమైన విద్యను అందించడానికి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఏర్పాటు చేశారని, ఇందులో చదివిన వారు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. ఆయనను జహీరాబాద్ ప్రజలు ఎన్నటికి మరవలేరన్నారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. గార్డెన్ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు కిష్టఫర్, డీఎస్ సంజీవ్‌రావు, సెంట్రల్ చర్చి పాస్టర్, నాయకులు మాణిక్‌రావు, సరీన్‌జాన్, సంపత్‌కుమార్, టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి నరోత్తం తదితరులు ఉన్నారు. వైఎంసీఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైఎంసీఏ అధ్యక్షుడు డాక్టర్ సరీన్‌జాన్, ఉపాధ్యక్షుడు సీజే నోయల్, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, కోశాధికారి కమల్ కిషోర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘుల ధర్నా

కోహీర్(జహీరాబాద్): కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ టీసీపీఎస్ఈఏ ఉపాధ్యాయ సంఘాల నేతలు శనివారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడి, ర్యాలీ పోస్టరును విడుదల చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో టీసీపీఎస్ఈఏ అధ్యక్షులు సురెందర్, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, నాయకులు బాబూ, నర్సింలు, వల్లభ్‌జోషి, షకీల్, విజయభాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మడేలప్ప జయంతి



రజకుల గురువైన మడేలు మాచదేవర జయంతి ఘనంగా నిర్వహించారు. శనివారం ఝరాసంగంలోని తెలంగాణ హరిత టూరిజం భవనం ఆవరణలో కేతకీ రజక సంఘం ఆధ్వర్యంలో మడేలప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సంఘం సభ్యులు రాజ్‌కుమార్, రాములు, నాగన్న, గాళప్ప, నర్సింలు, హన్మంతు, సంతోష్, శివన్న, శివకుమార్ ఉన్నారు.

– ఝరాసంగం(జహీరాబాద్)

కొలువుదీరిన గణనాథులు







జహీరాబాద్: హరళయ్యసంఘం, నవ చైతన్య సంఘం ఆధ్వర్యంలో కొలువైన వినాయకులు న్యాల్‌కల్: హనుమాన్ ఆలయంలో..

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. శుక్రవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంతో పాటు గ్రామాల్లో సైతం యువకులు వినాయక విగ్రహాలను ఉత్సాహంతో ప్రతిష్టించారు. పట్టణంలో సుమారు 150 వరకు విగ్రహాలను ప్రతిష్ఠించారు. పలు ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. రాచన్నపేటలో భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు.

న్యాల్‌కల్‌లో..

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలో శుక్రవారం వినాయక పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆ యా గ్రామాల్లోని ఆలయాలు, పాఠశాలలు, ఇతర ప్రాంతాలలో వినాయక మంటపాలను విద్యుత్ దీపాలతో అందగా అలంకరించారు. మంటపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంటపాల వద్ద ఏర్పాటు చేసిన మైకులు భక్తి గీతాలతో హోరెత్తి పోయాయి. మండలంలో 85కి పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు హద్నూర్ ఎస్ఐ సుభాష్ తెలిపారు. వినాయక పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో బందోబస్తు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

ఝరాంసంగంలో...

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు, ప్రధాన కూడళ్లవద్ద గణేశులను ప్రతిష్టించి అర్చకులు దంపతులచే ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. గర్క, పండ్లు, పత్రిదళాలు, పూలాలతో అర్చకులు వేద మంత్రాలు చదువుతూ గణేశులకు పూజించారు .బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మట్టి గణేశుని వైధిక పాఠశాల విద్యార్థులు ప్రతిష్టించిన వినాయకుడు ఆకట్టుకుంది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక మంటపాలవద్ద సందడి నెలకొంది.

ప్రత్యేక పూజలు..

ఝరాసంగం(జహీరాబాద్): గణేష్ నవరాత్రి ఉత్సవములు శుక్రవారం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఝరాసంగంలోని బసవేశ్వరయూత్ అసోసియేషన్ వద్ద ప్రారంభమైన ఉత్సవాలలో జెడ్పీటీసీ సభ్యురాలు సునితాపాటిల్ హాజరై, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో మండల కాంగ్రెస్, టీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్ పార్టిల అధ్యక్షులు హన్మంత్ రావుపాటిల్, విజేందర్‌రెడ్డి, సిద్దన్నపాటిల్, మాణిక్‌రెడ్డి పాటిల్, గ్రామస్థులు సంగమేశ్వర్, గాళప్పపాటిల్, ఉదయ్‌శంకర్‌పాటిల్, శివశంకర్‌పాటిల్, మల్లిఖార్జున్‌పాటిల్, శివశరణ్‌పాటిల్, అనీల్‌కుమార్‌పాటిల్‌పాల్గొన్నారు.



కోహీర్: సార్వజనిక్ వినాయకుడు..

కోహీర్‌లో..

కోహీర్(జహీరాబాద్): మండలంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన మంటపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి తెరలేచింది. కోహీర్ సార్వజనిక్ వినాయక మండలంలో ఘనంగా పూజలు జరిగాయి.

ప్రభుత్వ పాఠశాలకు బెంచీల పంపిణీ

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మహీం ద్ర అకాడమి(ఉన్నత పాఠశాల) నిర్వహకులు బెంచీలను పంపి ణీ చేశారు. మహీంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల ఫుడ్ ఫెస్టీవెల్ నిర్వహించారు. ఫెస్టీవెల్ ద్వారా కొంత డబ్బు సమకూరింది. ఈ డబ్బును సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫర్నిచర్ కొరత ఉండగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్న మహీంద్ర పాఠశాల యాజమాన్యం బెంచీలను బహుకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ప్రిన్సిపల్ శంకర్‌పాద్ మండల విద్యాధికారి బస్వరాజ్‌తో కలసి 16 బెంచీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు



టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

ఝరాసంగం రూరల్ (జహీరాబాద్): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తట్టు వ్యాధి ప్రభలకుండా రుబెల్లా టీకాలు వేస్తున్నట్లు ఏఎన్ఎం షాలీనీ తెలిపారు. శనివారం మండలంలోని బో ఎన్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు టీ కాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, హెచ్ఎం సంగమేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వసంతలక్ష్మీ, తుల్జమ్మ, మానెమ్మ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ





లవకుమార్
అంశం: గణేశ్ ఉత్సవాలు
ఎస్ఐ, ఝరాసంగం

సాక్షి: గణేష్ మంటపాలు ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలి?

ఎస్ఐ: ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ఉండే స్థలంలో ఏర్పాటు చేసుకుని జాగ్రత్తలు వహించాలి. నిర్వాహకులు పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.

సాక్షి: మండల వ్యాప్తంగా అనుమతుల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

ఎస్ఐ: మండలంలోని వివిధ గ్రామాల్లో పోలీసు శాఖ అనుమతి కోసం 84 దరఖాస్తులు వచ్చాయి.

సాక్షి: మైక్‌సెట్‌లు ఏయే సమయాల్లో వినియోగించుకోవాలి, డీజేలకు అనుమతి ఉందా?

ఎస్ఐ: ఉదయం రాత్రి మైక్‌లను ఉపయోగించవచ్చు. ఇతరులకు ఇబ్బంది లేకుడా చూడాలి. పెద్దగా శబ్దం చేయరాదు. డీజేలకు అనుమతి లేదు.

సాక్షి: అసాంఘిక శక్తులపై ఎలాంటి నిఘా పెట్టారు?

ఎస్ఐ: మండపాల వద్ద జూదం వంటివి ఆడరాదు. అలాగే మద్యం వంటిది సేవించరాదు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలి.

సాక్షి: గణేష్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?

ఎస్ఐ: గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు విద్యుత్ శాఖల అధికారుల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయాల్లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉండాలి. పాయింట్ బుక్‌లు ఏర్పాటు చేసుకుని, పోలీసు వారు వచ్చినప్పుడు చూపించాలి.

సాక్షి: గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు మీరిచ్చే సలహా.

ఎస్ఐ: ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరు ఓపికతో మెలగి, శాంతి యుతంగా జరుపుకోవాలి. తాము సూచించిన జాగ్రత్తలు, సలహాలు పాటించాలి. ఏదైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలి.

– ఝరాసంగం(జహీరాబాద్)



హలో సాక్షి..
జోగిపేట: 84650 19333,
పుల్‌కల్: 96666 91099,
రాయికోడ్: 94923 01547,
మునిపల్లి: 99630 72547
వట్‌పల్లి: 9705022828,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

తరలుతున్న పశుసంపద



కంకోల్‌లో పశువుల సంత

మునిపల్లి(అందోల్): వ్యవసాయ రంగంలో ఒకప్పుడు కీలక పాత్ర పోషించిన పశువులు రోజు రోజుకు తగ్గిపో తున్నాయి. యాంత్రాలు రావడంతో వ్యవసాయ రంగంలో పశువుల వాడకం తగ్గిపోయింది. గ్రామాల్లో పశువుల సంఖ్య విపరీతంగా తగ్గిపోయింది. దీంతో పశువుల ధరలు పెరిగిపోవడంతో భూమి సాగు చేసు కునే చిన్న రైతులకు భారంగా పరిణమించింది. చిన్న సన్నకారు రైతులు పశువులతో వ్యవసాయాన్ని కొనసా గించాలంటే సుమారు లక్ష రూపాయల పైనే వెచ్చించాల్సి పరిస్థితి నెలకొంది. పశువులను కబే ళాలకు తరలించడం వల్ల పశుసంపద తగ్గిపోతుంది.

వ్యవసాయంపై ప్రభావం...

తగ్గిపోతున్న పశుసంపద వ్యవసాయ రంగంపై కూడా ప్రభావం చుపుతున్నది. పశువుల పేడను సేంద్రియ ఎరువుగా వేస్తే పంటల అధిక దిగుబడి వచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా పోతుంది. ఎక్కడ కూడా పశువుల పేడ, ఎరువు దొరకడం లేదు. రైతులు ఎక్కువగా యంత్రాలనే వినియోగించడంతో పశువు లతో పని లేకుండా పోతుంది. దీంతో రైతులు యంత్రాలపైనే మక్కువ చూపిస్తున్నారు. దుక్కి సాగు చేయడం మొదలు కొని పంట కోతలకు సైతం యంత్రా లను వినియోగిస్తున్నారు. దానికి తోడు పశుగ్రాసం కొరత కూడా పశువుల సంఖ్య తగ్గడా నికి కారణం అవుతుంది.

సేంద్రియ ఎరువుల కొరత...



పశువులు అమ్మకుండా రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. పశువులు అమ్మకం వల్ల పంటలకు నాణ్యమైన సేంద్రియ ఎరువు దొరడంలేదు. వ్యవసాయ రంగంలో వచ్చిన యాంత్రికరణ వల్లే పశువుల సంఖ్య తగ్గిపోతుంది.

– బలవంతరెడ్డి, రైతు

పెంపకందారులను ఆదుకోవాలి..



పశుపెంపకం దారులను ప్రభుత్వం ఆదుకోవాలి. పశుగ్రాసం కొరతతోనే ఎక్కువగా పశువులను అమ్ముతున్నాం. గ్రామల్లో బీడు భుములు లేకుండా పోయాయి. దీంతో పశువులను మేపడానికి ఇబ్బందిగా ఉంది.

– గొల్ల మోహన్ యాదవ్

రైతులకు గడ్డి విత్తనాల పంపిణీ..



పశుపెంపకదారులకు ప్రభుత్వం గడ్డి విత్తనాలను సరఫరా చేస్తుంది. బోరుబావులున్న పశు పెంపకం దారులకు గడ్డి విత్తనా లతో పశువులకు గడ్డి పెంచు కోవచ్చు.

– సంతోష్ కుమార్, మండల పశువైద్యాధికారి



మునిపల్లి గ్రామ శివారు సదాశివపేట చందాపూర్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్: 84650 19333

న్యూస్ బాక్స్

ఘనంగా గాలయ్య వర్ధంతి



వాటర్‌ఫిల్టర్ బహుకరిస్తున్న నాయకులు

జోగిపేట(అందోల్): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్ డాకూరి గాలయ్య 26వ వర్ధంతిని శనివారం జోగిపేటలో గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాలయ్య స్వారకార్థం రూ.లక్ష విలువ చేసే వాటర్‌ఫిల్టర్ యంత్రాన్ని ఆసుపత్రికి బహుక రించారు. గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహి స్తామని, ఇందిరానగర్ పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని గాలయ్య కుమారుడు మాజీ సర్పంచ్ డాకూరి జోగినాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కవిత గౌడ్, డాకూరి శంకర్, ఎస్‌బీఐ మేనేజర్ మారుతికుమార్, చిన్నశంకరంపేట తహసీల్దారు నిర్మల, డీజీ వెంకటేశం, పి.శివశేఖర్, ఎస్. సురేందర్‌గౌడ్, కృష్ణారావు కులకర్ణి, జనార్ధన్‌గౌడ్, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ రాములు, గోపేర్ అలీ, అర్పత్, మోహియొద్దీన్, కౌన్సిలర్ లక్ష్మన్ గాలయ్య ఫౌండేషన్ సభ్యులు డాకూరి శేఖర్ ముదిరాజ్, అభిలాష్ ముదిరాజ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జాక్టో మండల కమిటీ ఎంపిక



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

మునిపల్లి(అందోల్): ఉపాధ్యాయ సంఘాలు జాక్టో మండల కమిటీ ఎంపిక చేశారు. శనివారం మండలంలోని బుదేరా కాలని ప్రైమరీ పాఠశాలలో జాక్టో మండల కమిటీ చైర్మెన్‌గా పోల మనోహర్, కన్వీనర్‌గా కమ్మెద్ది న్‌ను ఎంపిక చేశారు. వైస్ చైర్మెన్ సిరాజొద్దీన్, కో కన్వీనర్ గోపాల్, చంద్రశేఖర్, ప్రవీణ్ సలహా సంఘం సభ్యులుగా రాములు, సాయిబాబాను ఎంపిక చేశారు. ఈ సమావేశానికి టీటీఎఫ్, టీటీయూతో పాటు ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.ఈ నెల 28న జాక్టో ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

స్త్రీ శక్తివంతమైన పరాశక్తి

కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ అనురాధ

జోగిపేట(అందోలు): స్త్రీ అనే పదానికి అర్థం అబల కాదని, శక్తి వంతురాలని చిట్కుల్ సాంఘీక సంక్షేమ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ అనురాధ అన్నారు. శనివారం జోగిపేట డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగాలు, ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ సమానత్వపు దినోత్సవం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ.రావు అధ్యక్షత నిర్వహించిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రుల నుండే మహిళలకు ముఖ్యంగా బాలబాలిక లకు వివక్ష లేకుండా సమానత్వం కలిగి నప్పుడే సమా జంలో మహిళలకు సమానత్వం లభిస్తుంది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అల్లంరెడ్డి, అధ్యాపకులు మంజులత, మల్లిక్క, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశం, సీఆర్ఎన్ఎం అధ్యాపకులు సంతోషి, విజయ, శ్రీప్రియ, గౌతమి విద్యార్థులు పాల్గొన్నారు.

పుల్‌కల్‌లో నకిలీ వంద నోటు

పుల్‌కల్(అందోల్): మండల కేంద్రమైన పుల్‌కల్‌లో శనివారం నకిలీ వంద రూపాయల నోటు కలకలం రేపింది. శనివారం రోజు స్థానికంగా ఉన్న ఓ కిరణం షాపులో గుర్తు తెలియని వ్యక్తులు వంద రూపాయల నకిలీ నోటు ఇచ్చి నిత్యవసరం సరకులు తీసుకెళ్లారు.

లోకల్ వాయిస్

తాగునీటి సౌకర్యం కల్పించాలి



రాయికోడ్(అందోల్): మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నాం. గత మూడేళ్లుగా పాఠశాలలో తాగునీటి ఎద్దడి నెలకొంది. గత ఏడాది తవ్వించిన బోరు పాడవడంతో కొన్నేళ్లకే తిరిగి నీటి కష్టాలు తలెత్తాయి. నిత్యం ఇంటి నుంచి నీటిని తెచ్చుకుంటున్నాం. మధ్యాహ్న భోజన సమయంలో నీరు సరిపోక గ్రామంలోని నీటి వనరులను ఆశ్రయించాల్సి వస్తోంది. తాగునీటి సౌకర్యం కల్పించాలి.

– ఎం.శ్రీకాంత్, విద్యార్థి

పుల్‌కల్‌లో భారీ వర్షం

42 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం వరకు ఎడతెరిపి లేకుండ వర్షం కురిసింది. ఇప్పటికే గత వారం రోజులుగా అడపదడప కురుస్తున్న వర్షలతో నల్లా రేగడి భూముల్లో ఉన్న పత్తి నీరు పట్టే దశలో ఉంది. వర్షం కారణంగా సింగూర్ ప్రాజెక్టులో స్వల్పంగా నీటి మట్టం పెరుగుతుంది.

మండలంలో చిరు జల్లులు..

మునిపల్లి(అందోల్): మండలంలోని ఆయా గ్రామాల్లో గత మూడు రోజులుగా వర్షం పడడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెసర పంట చేతి కొచ్చిన సమయంలో వర్షం పడడంతో దిగుబడి తగ్గవచ్చు అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రాయికోడ్‌లో వర్షం..

రాయికోడ్(అందోల్): మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేని వర్షం కురిసింది. నీటి వనరులు జలకళను సంతరించుకుంది. బోగ్గులంపల్లి చెరువులో భారీగా వరద నీరు చేరడంతో చెరువు అలుగు పారింది. వాగులు భారీగా వరద నీటితో పారాయి. మండలంలోని సిరూర్ శివారోని మంజీర నదిలోకి భారీగా వరద నీరు చేరింది. 27.2 ఎంఎంగా వర్షం నమోదు అయినట్లుగా అధికారులు తెలిపారు.



ఫిధా:
మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి-2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

పురివిప్పిన మయూరం



చల్లని వాతావరణంలో ఆకాశం నుంచి పడుతున్న చిరు చినుకుల మధ్య నెమలి నాట్యం చేస్తూ మైమరచిపోయింది. పుల్‌కల్ మండలం సోషల్ ఫారెస్టుకు ఆనుకుని ఉన్న కొండరెడ్డిపల్లి- లక్ష్మీసాగర్ శివారులో ఇలా రెండు గంటల పాటు నెమలి నాట్యం చేస్తూ కనువిందు చేసింది. - పుల్‌కల్(అందోల్)

కొలువుదీరిన గణనాథులు



జోగిపేట: పూజల్లో కవిత సురేందర్‌గౌడ్ దంపతులు



రాయికోడ్: దుర్గభవానీ యూత్ ఆధ్వర్యంలో ..



రాయికోడ్ వీరభద్రేశ్వరాలయంలో...

జోగిపేట(అందోల్): అందోల్ నియోజకవర్గం పరిధిలోని అందోల్, పుల్కల్, రాయికోడ్, మునిపల్లి, వట్‌పల్లి మండలాలకు చెందిన గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామాల్లో వీధి వీధిన చిన్నా, పెద్ద తేడా లేకుండా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో ప్రతి వార్డులో పోటా పోటీగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. యువజన సంఘాలు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో వినాయక నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. జోగిపేటలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం వద్ద నగర పంచాయతీ చైర్‌పర్సన్ కవితా గౌడ్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వినాయక చవితి పండగను పురస్కరించుకొని ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉండేందుకు వీలుగా ముందస్తుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్‌సర్కిల్‌కు 60 మందిని ప్రత్యేక పోలీసులను బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి జోగిపేట సీఐ వెంకటయ్య, ఎస్ఐ పరమేశ్వర్‌లు పట్టణంలోని అన్ని వినాయక మండపాలను పరిశీలించారు.

మట్టి విగ్రహాల పంపిణీ

జోగిపేట పట్టణంలో ఈ సంవత్సరం మట్టి వినాయక విగ్రహాల పంపిణీపై క్రేజీ బాగా పెరిగింది. ఇళ్లల్లో చేసే పూజల కోసం అవసరమయ్యే వినాయక విగ్రహాలను చాలా వరకు మట్టి విగ్రహలనే తీసుకువెళ్లారు. వినాయక చవితి పండగను పురస్కరించుకొని పట్టణంలో వాసవీక్లబ్, తెలంగాణ జాగృతి, శ్రీ బాలాజీ ఆసుపత్రి, మాజీ వాసవీ క్లబ్ గవర్నర్ లక్ష్మన్, జనవిజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో వందలాది మట్టి విగ్రహాలను ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వేర్వేరుగా పట్టణ వాసులకు పంపిణీ చేసారు.

రాయికోడ్‌లో...

రాయికోడ్(అందోల్): మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. వివిధ అకృతులలో ఉన్న గణపయ్యకు నైవేద్యాలు సమర్పించారు. మండలంలోని 25 గ్రామపంచాయతీ పరిధిలో ఈ ఏడాది 80 వినాయక మండపాలను ఏర్పాటు చేశారు.

పుల్‌కల్‌లో...

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక మండపాల్లో గణేష్ మహరాజ్ ప్రతిమలను ప్రతిష్టించారు.పుల్‌కల్‌లోని మల్లీకార్జున దేవాలయం వద్ద 14 ఫీట్ల ఎత్తు గల వినాయకుడుని ప్రతిష్టించారు. వివేకనంద యువజన సంఘం వారు 12 ఫీట్ల వినాయకున్ని ప్రతిష్ఠించారు. సింగూర్‌లో సైతం భారీ ఎత్తు వినాయకుడి మండపాలను ఏర్పాటు చేశారు. గొంగ్లూర్ గొంగులామ్మ అలయంలో విగ్రహం అకర్షణగా నిలిచింది.

ఉదయం 10 గంటల వరకే మైకులు: ఎస్ఐ

వినాయక మండపాల వద్ద ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకే మైకులు ఉపయోగించాలని ఎస్ఐ సత్యానారాయణ తెలిపారు. సాయంత్రం 6.30 గంటల నుంచి 10 గంటల వరకు మైక్‌లను ఉపయోగించాలని సూచించారు. మండపాల వద్ద కేవలం భక్తి పాటలు మినహా ఇతర డిజే పాటలతో పాటు ప్రయివేట్ అల్బామ్ సాగ్స్ పెట్టినట్లు అయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రత్యేక ఆకర్షణగా కుస్నూర్ గణేశుడు

రాయికోడ్(అందోల్): మండలంలోని కుస్నూర్ గ్రామంలో స్థానిక యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వినాయకుని మండపాన్ని కరున్సీనోట్లతో తయారు చేశారు. వివిధ ఆకృతులలో రూ.50, 20, 10 నోట్లతో మండపాన్ని ముస్తాబు చేశారు. మండపం తయారుకు రూ.50 వేల విలువగల నోట్లను వినియోగించినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సతీష్‌కుమార్ నాయకులు మండపంలో పూజలు చేశారు.

పూజలందుకున్న గణనాథుడు..

వట్‌పల్లి(అందోల్): వినాయక చవితి పర్వదినాన్ని మండల ప్రజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో 86 మండపాలను ఏర్పాటు చేశారు.వాడవాడలా ప్రతిష్టించిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులపల్లిలో గౌడ సంఘం, యాదవ సంఘం, మర్వెళ్లిలో సిరివెన్నెల యూత్ ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేశారు. పూజల్లో బుద్ధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శివాజిరావ్ పాల్గొన్నారు.



వట్‌పల్లి: నాగులపల్లిలో కొలువుదీరిన గణనాథుడు



మర్వెళ్లిలో సిరివెన్నెల యూత్ ఆధ్వర్యంలో పూజలు

మగ్దూం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

అందోల్‌లో ఘనంగా వర్ధంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

జోగిపేట(అందోల్): అందోల్‌లో ప్రముఖ కవి, కమ్యూనిస్టు నాయకుడు మగ్దూం మొహియొద్దీన్ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి రిటైర్డ్ తహసీల్దార్ అఫ్జల్, పట్టణ టీఆర్ఎస్ నాయకుడు నాగరత్నంగౌడ్, మైనార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ మాట్లాడుతూ దేశ స్థాయిలో గుర్తింపు పొందిన మగ్దూం మహియొద్దీన్ విగ్రహన్ని ప్రభుత్వ పరంగా అందోల్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ఆయన ఈ పాఠశాలకు వచ్చి పలు కవితలను కూడా తాము చదువుకున్న రోజుల్లో వినిపించారన్నారు ఆయన అందోలులో జన్మించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాషోపాధ్యాయులు జాకీర్, నాయకులు ఎజాజ్, హైదర్‌ఆలి, షారిఫ్, బబ్లూ తదితరులు ఉన్నారు.

మచ్కూరీలు మండపాల వద్ద ఉండాలి


జోగిపేట ఎస్ఐ పరమేశ్వర్

జోగిపేట(అందోల్): మచ్కూరీలంతా వినాయక మండపాల వద్ద విధులు నిర్వహించాలని ఎస్ఐ పరమేశ్వర్ సూచించారు. శనివారం జోగిపేటలోని తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం ఈ సారి మచ్కూరిలకు కూడా వినాయక నవరాత్రోత్సవాలకు సంబంధించి బందోబస్తు బాధ్యతలను అప్పగిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దారు నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ఉన్న మండపాల వద్ద మచ్కూరిలో విధులు నిర్వహించాలన్నారు.

ఇంటర్వ్యూ



ఉమారాణి
అంశం: అంగన్‌వాడీ సమస్యలు
ఐసీడీఎస్ సూపర్ వైజర్, మునిపల్లి



సాక్షి: మండలంలో ఎన్ని ఆంగన్‌వాడీ కేంద్రాలున్నాయి?
అధికారి: మండలంలోని 45 కేంద్రాలున్నాయి.
సాక్షి: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలున్నాయా?
అధికారి: 10 స్వంత భవనాలున్నాయి. 6 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి.
సాక్షి: మండలంలో మొత్తం జనాభా ఎంత?
అధికారి: మండలంలో మొత్తం జనభా 41,837 మంది. వాటిలో స్త్రీలు 20,514 పురుషులు 21,623. గర్భిణులు 351, బాలింతలు 266, 0-6 నెలలున్న పిల్లలు 266, 6 నెలల నుంచి 3 సవంత్సరాల పిల్లలు 1,406, 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల పిల్లలు 1,477 మంది ఉన్నారు.
సాక్షి: అంగన్‌వాడీ కేంద్రంలో ఎంత మంది లబ్ధి పొందుతున్నారు?
అధికారి: గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలు లబ్ధి పొందుతున్నారు.
సాక్షి: ఆరోగ్యలక్ష్మిలో ఒక పూట బోజనం ఎన్ని గ్రాములు పెడుతున్నారు?
అధికారి: అన్ని గ్రామల్లో ఆరోగ్యలక్ష్మీ కొనసాగుతుంది. మేను ప్రకారం భోజనం పేడుతున్నాం. - మునిపల్లి(అందోల్)

నారాయణఖేడ్ అభివృద్ధే లక్ష్యం

- అన్నిరంగాల్లో ముందుంచుతా: ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- అభివృద్ధి పనులకు భూమిపూజ

నారాయణఖేడ్: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాలను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. మౌళికవసతుల కల్పన, సీసీ రహదారులు, మురికి కాల్వల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మండలంలోని జూకల్ శివారులోని ఎస్సీ గురుకులం ఆవరణలో రూ.20లక్షలతో ఆటస్థలం, మురికి కాల్వలు, వీధిలైట్ల ఏర్పాటుకు ఆయన భూమిపూజ చేశారు. వెంకటాపూర్ గ్రామంలో పి.లక్ష్మికి రూ.11వేలు, నాగల్‌గిద్ద మండలం వల్లూరుకు చెందిన ఎం.మహాదేవికి రూ.33వేలు, అంజవ్వకు రూ.11వేలు, ఉట్‌పల్లికి చెందిన సంగప్పకు రూ.33వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సర్పంచ్ నజీబ్, రవీందర్‌నాయక్, ముజమిల్, మూఢ రామకృష్ణ, మనూరు జెడ్పీటీసీ సభ్యులు నిరంజన్, గౌస్‌చిస్తి తదితరలు పాల్గొన్నారు.


నారాయణఖేడ్: భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ప్రమాదకరంగా కల్వర్టు



మనూరు(నారాయణఖేడ్): నారాయణఖేడ్ నుంచి మనూరుకు వెళ్లె 50వ నెంబరు జాతీయ రహదారిపై ఖేడ్ సమీపంలో కల్వర్టు వద్ద ఏర్పడిన గోతి ప్రమాదకరంగా మారింది. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలుమ గోతిలో పడే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారలు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

భారీ వర్షంతో చెరువుల్లోకి వరదనీరు

- పొంగుతున్న వాగులు
- పెసర, మినుముకు నష్టం


లింగాపూర్ చెరువు అలుగుపై నుంచి పొంగి పొర్లుతున్న వరదనీరు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ డివిజన్‌లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు పొంగుతున్నాయి. వర్షాలతో చెరువులు, కుంటల్లోకి భారీగా వరద నీరు చేరింది. లింగాపూర్, గంగాపూర్ ర్యాకల్ రిజర్వాయర్ నిండటంతో చెరువు అలుగుపై నుంచి వరదనీరు పొంగి పొర్లుతుంది.

పెసర, మినుముకు నష్టం

నిరంతరంగా కురుస్తున్న వర్షాలతో పెసర, మినుము పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశాలున్నాయి. నెలరోజులుగా వర్షాలు సక్రమంగా లేకపోవటంతో పెసర పంట పెరుగుదల తగ్గింది. కాగా రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కోత దశలో ఈ పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇదే విధంగా వర్షాలు కురిస్తే పెసర పంట పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగులో ఉన్న మొక్కజొన్న, జొన్న, పత్తి, వరి, కంది పంటలకు ఈ వర్షం వల్ల మేలు చేకూరనుంది. మండలంలో శుక్రవారం 15.2మి.మీగా వర్షపాతం నమోదు కాగా శనివారం 36.8మి.మీగా నమోదైంది.

నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి

సిర్గాపూర్(నారాయణఖేడ్): నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని మండలంలోని నల్లవాగు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సాముహిక సెలవు కొరకు హెచ్ఎం నర్సింగ్‌కు శనివారం సెలవు పత్రాలను అందించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడారు. నూతన పెన్షన్ విధానమైన సీపీఎస్ వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు భద్రత ఉండబోదన్నారు. సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ 1న తలపెట్టిన ఆందోళనలో భాగంగా ఉపాధ్యాయులంతా సాముహిక సెలవు పెట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసునాయక్, ధూమనాయక్, శివ, శంకర్, రాజ్‌కుమార్, వినయ్, మహాదేవి పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కిష్టారెడ్డికి ఘన నివాళి


నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, నాయకులు

నారాయణఖేడ్: మాజీ ఎమ్మెల్యే పి. కిష్టారెడ్డి రెండో వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని పంచగామ ప్రాంతంలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్‌తో పాటు, కిష్టారెడ్డి కుమారుడైన ఎంపీపీ సంజీవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మనూరు మాజీ ఎంపీపీ శంకరయ్యస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన జిల్లా మానిటరింగ్ బృందం

నారాయణఖేడ్: మండలంలోని పలు పాఠశాలల్లో ఎల్‌ఈపీ త్రిఆర్‌ఎస్ అభ్యసనాభివృద్ధి కార్యక్రమం 60 రోజుల ప్రణాళిక అమలు తీరును జిల్లా స్థాయి మానిటరింగ్ బృందం శనివారం పరిశీలించింది. మండలంలోని వెంకటాపూర్, కిషన్‌నాయక్ తండా ప్రాథమిక పాఠశాలను బృందం సందర్శించింది. మానిటరింగ్ టీం డైరెక్టర్ మల్లేశం, ఆర్పీలు అంతయ్య, దేవీసింగ్, నవీన్‌కుమార్, సీఆర్పీ హన్మాండ్లు త్రిఆర్‌ఎస్ అమలుకు సంబంధించి పలు అంశాలను పరిశీలించారు. తెలుగును అంతయ్య, ఆంగ్లాన్ని నవీన్‌కుమార్, గణితాన్ని దేవీసింగ్ ఆయా సబ్జెక్టులలో వివిధ అంశాలను పరిశీలించారు.

కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డు

- వరదనీటిలో కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్డు
- కల్హేర్, మాసాన్‌పల్లి మధ్య తెగిన సంబంధాలు


మాసాన్‌పల్లి వాగు వద్ద వరదలో కొట్టుకుపోయిన రోడ్డు

కల్హేర్(నారాయణఖేడ్): భారీ వర్షంతో రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో మండలంలోని మాసాన్‌పల్లి వద్ద వాగు ఉధృతంగా ప్రవహించింది. వరద నీటితో ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయింది. రోడ్డు తెగిపోవడంతో కల్హేర్–మాసాన్‌పల్లి మధ్య సంబంధలు తెగిపోయాయి. వాగుపై వంతెన నిర్మాణం పనులు జరుగుతుండంతో పక్క నుంచి పైపులు వేసి డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేశారు. వారం రోజుల కిందట వరద నీటి ప్రవాహంతో డైవర్షన్ రోడ్డు తెగిపోయింది. ప్రస్తుతం కురిసిన వర్షంతో మరల రోడ్డు తెగిపోవడంతో కల్హేర్, మార్డి, బీబీపేట, కృష్ణపూర్, నాగధర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

లోకల్ వాయిస్

కరస్‌గుత్తి రోడ్డు పనులు త్వరగా పూర్తి చెయ్యండి



మనూరు(నారాయణఖేడ్): మండలంలోని నాగల్‌గిద్ద నుంచి కరస్‌గుత్తి వరకు చేపడ్తున్న రోడ్డు పనులు వెంటనే పూర్తిచెయ్యాలి. రోడ్డుకు ఇరువైపుల తవ్వి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరతిగతిన చేపట్టాల్సిన అవసరం ఉంది.

– సుధాకర్‌పాటిల్, నాగల్‌గిద్ద

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

నాగల్‌గిద్దలో ఉపాధ్యాయ సంఘాల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

మనూరు(నారాయణఖేడ్):

సెప్టెంబర్ ఒకటిన సంగారెడ్డిలో తల పెట్టిన ధర్నా పోస్టర్‌ను నాగల్‌గిద్దలో ఉపాధ్యాయుల సంఘాల నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ మాట్లాడారు. పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘారెడ్డిలో నిర్వహించే ధర్నాను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాస్కర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై సామగ్రి ఏర్పాటు చేయొద్దు

చౌరస్తాల్లో 8 సీసీ కెమెరాల ఏర్పాటు: ఎస్‌ఐ నరేందర్

నారాయణఖేడ్: పట్టణంలోని రహదార్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారులు సామాగ్రిని పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నరేందర్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి రాజీవ్‌చౌక్ పరిసరాల్లో, బసవేశ్వరచౌక్, మంగల్‌పేట్, కంగ్టి రోడ్లలో వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌లపై సామాగ్రిని ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని తెలిపారు.

రహదారులతో పాటు ఫుట్‌పాత్‌లపై వస్తువులను, ఇతరత్రా సామాగ్రిని పెట్టవద్దని ఇప్పటికే వ్యాపారులకు సూచించామని అన్నారు. రాజీవ్‌చౌక్, బసవేశ్వరచౌక్‌లలో నాలుగు చొప్పున సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడ్తాయని అన్నారు. త్వరలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

నమో ఏకదంతాయ



కంగ్టి(నారాయణఖేడ్): మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చెరువుల్లో జలకళ

- ఆయకట్టు రైతుల్లో ఆనందం
- ఒక్క పంటైనా పండుతుందని ధీమా



తడ్కల్ పెద్ద చెర్వులో జలకళ

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో కురుస్తున్న వర్షాలతో చెరువులు జలసిరిని సంతరించు కుంటున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో జూన్ మాసంలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ కురవడంతో రైతులు వరి పంటను వేసేందుకు నారు సిద్ధం చేశారు. జులై నెలలో వర్షాలు ముఖం చాటేయడంతో నాట్లు వేసేందుకు రైతులు విముఖత చూపారు. ఆగస్టు రెండో పక్షంలో వర్షాలు కురియడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. చిన్న తరహా ప్రాజెక్టుల్లో నియోజక వర్గంలోనే పెద్దదైన దామర్‌గిద్దా కాకివాగు ప్రాజెక్టు వారం రోజుల కిందట కురిసిన వర్షాలకు పూర్తిస్థాయిలో నిండి అలుగు పడింది. ఈ చెరువు కింద 1,030 ఎకరాల ఆయకట్టు ఉంది. దామర్‌గిద్దా కాకి వాగు ప్రాజెక్టు కాల్వల పూడిక తీత పనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. కుడి కాల్వ కింద దాదాపు 800 ఎకరాల ఆయకట్టు ఉండగా గ్రామ శివారులోని 150 ఎకరాల మేరకే కాల్వలు ఉన్నట్లు రైతులు తెలిపారు. పూడిక తీయకపోవటంతో బాన్సువాడ, జమ్గి(బీ), సాధు తండా, గాంధీనగర్ శివారులోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందేట్లు లేదు.



కల్హేర్: మార్డి బొగ్గుల కుంట అలుగుపై నుంచి ప్రవహిస్తున్న నీరు

జోరుమన్న వర్షం బోరుమన్న జనం..

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలో శుక్రవారం కురిసిన వర్షంతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. కాగా సిర్గాపూర్–వాసర్ గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన పనుల్లో జాప్యం ఏర్పడుతోంది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు వరద ధాటికి కొట్టుకుపోయింది. దీంతో సిర్గాపూర్ చేరుకోవటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల నిమిత్తం కొందరు వాసర్, చాప్టా నుంచి సిర్గాపూర్, నారాయణఖేడ్ చేరుకుంటున్నారు. సిర్గాపూర్–సంగెం మధ్యన వంతెన లేకపోవటంతో సింగార్ బొగుడతండా, సంగెం గ్రామాలకు రాకపోకలు నిల్చాయి. శనివారం సాయంత్రం వరకు వాగు ఉధృతి తగ్గక పోవటంతో ఎక్కడి వారు అక్కడే ఉండాల్సి వచ్చింది.

భారీ వర్షంతో చెరువులకు జలకళ

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. కల్హేర్, మాసాన్‌పల్లి, మార్డి, బాచేపల్లి, బీబీపేట, తదితర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షంతో చెరువులు, కుంటలకు జలకళ వచ్చింది. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మార్డి శివారులో బోగ్గుల కుంట పూర్తిస్థాయిలో నిండటంతో అలుగు పడింది. కల్హేర్‌లో 37.2 మిల్లి మీటర్లు వర్షపాతం నమోదైందని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.

కంగ్టిలో 26.4 మిల్లీ మీటర్ల వర్షపాతం..

కంగ్టి(నారాయణఖేడ్): మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలో 26.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ రాజయ్య తెలిపారు. కంగ్టి నుంచి నారాయణఖేడ్‌కు వెళ్లే రోడ్డు రాంతీర్థ్ వంతెన వద్ద డైవర్షన్ రోడ్డు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. స్పందించిన అధికారులు మొరం వేసి రోడ్డుపై రాకపోకలు పునరుద్ధరించారు. దామర్‌గిద్దా కాకివాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకోవడంతో బాన్సువాడ వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాలతో పెసర పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

Zone Guide

29న ఖేడ్‌లో జాబ్ మేళా

కల్హేర్(నారాయణఖేడ్):

నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిపించేందుకు ఈ నెల 29న నారాయణఖేడ్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కల్హేర్ ఎంపీపీ జమునాబాయి శనివారం తెలిపారు. స్థానిక సాయి బాబా ఫంక్షన్‌హాల్‌లో ఉదయం పది గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టాటా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కలిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఎస్‌ఎస్‌సి నుంచి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కల్హేర్(నారాయణఖేడ్):

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ విఠల్‌గుప్తా కుటుంబ సభ్యులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలోని నాగధర్ మాజీ సర్పంచ్ గుప్తా ఇటివలే మండలంలోని కాంజీపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విఠల్‌గుప్తా చిత్ర పటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రాంసింగ్, వెంకటేశంసేట్, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్‌రెడ్డి

అంశం : పత్తిసాగులో జాగ్రత్తలు



ఏఓ, మనూరు

1.ప్రశ్న: ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో రైతులు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి?

జవాబు: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి. చేలల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

2.ప్రశ్న: నీటి నిల్వతో ఏమైనా సమస్యలు వస్తాయా?

జావాబు: నీటి నిల్వ కారణంగా పత్తి దెబ్బతినే అవకాశం ఉంది. నీటిని తొలగించి కాఫర్ క్లోరిఫై స్ప్రే చేసుకోవాలి

3.ప్రశ్న: పత్తికి ప్రస్తుతం ఎలాంటి తెగుళ్ల వచ్చే అవకాశాలున్నాయి?

జవాబు: పత్తికి ఇప్పటికే తెగుళ్ల వ్యాపిస్తున్నాయి. ఎర్రనల్లి, తామర, గులాబి రంగు తెగుళ్ల వస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.

4.ప్రశ్న: ఎర్రనల్లి, పచ్చతామర, గులాబి తెగుళ్లకు ఎలాంటి మందులు వాడాలి?

జవాబు: ఎర్రనల్లి , తామర, పచ్చదోమలకు ప్రిఫోనిల్, ఇముడా, ఫ్రోఫెనపాస్‌లు పిచికారి చేసుకోవాలి. గులాబిరంగు తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి.

5.ప్రశ్న: రైతులకు అందుబాటులో ఎటువంటి స్ప్రేయర్ పరికరాలున్నాయి?

జవాబుః ప్రస్తుతం బయోస్పార్క్‌లున్నాయి. రూ.8వేలు సబ్సిడీ పోనూ రైతు రూ.8వేలు చెల్లించాల్సి ఉంటుంది. –మనూరు

హలో సాక్షి..

పటాన్‌చెరు : 9550408956
పటాన్‌చెరుటౌన్: 7207725678
జిన్నారం: 9966540811
రామచంద్రాపురం: 9348222999

సాక్షి
సంగారెడ్డి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

మన పటాన్‌చెరు





పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి పోచమ్మ చెరువు కాలువ కబ్జాకు గురైంది.దీంతో రామరాజు కాలనీలో వర్షపు నీరు భారీగా చేరింది. కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

వర్షంతో ప్రజలకు ఇబ్బందులు





పటాన్‌చెరు టౌన్: ఆర్టీఓ కార్యాలయం వద్ద పొంగుతున్న వాగు, రామేశ్వరబండలో తెగిపోయిన వాగు



పటాన్‌చెరు: ఇసుకబావి వరద ప్రవాహం

పటాన్‌చెరు: పట్టణం, మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇసుక బావిలో ఉన్న వాగు పొంగి పొర్లింది. వాగుపై నుంచి నీరు వేగంగా పారుతోంది. శుక్రవారం రాత్రి ఓ ద్విచక్ర వాహనం అందులో కొట్టుకుపోయింది రామచంద్రాపురం పట్టణానికి చెందిన వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు. తమ వాహనం ఆ వరదలో కొట్టుకుని పోయిందని ఆర్సీ పురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామచంద్రాపురం పట్టణం మీదుగా ఇసుకబావికి రాకపోకలకు అనువుగా ఉండే ఈ వంతెన ఎత్తు తక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక టీఆర్ఎస్ నాయకుడు యూనుస్ పేర్కొన్నారు. వంతెనను ఎత్తు పెంచాలనే ప్రతిపాదనలను సిద్ధం చేశారని ఆయన గుర్తు చేశారు. త్వరలోనే సమస్య పరిష్కారం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన తన అనుచరులతో పాటు వంతెన వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

పటాన్‌చెరు టౌన్ : మండల పరిధిలోని ఇంద్రేశం ఆర్‌టీఓ కార్యాలయం సమీపంలో నిర్మాణ దశలో ఉన్న పెద్దవాగు శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ దారి మీదుగా పటాన్‌చెరు నుండి నర్సపూర్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, చిరు వ్యాపారులు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడ్డారు. సుమారు 20 గ్రామాల రాకపోకలకు నిలిచిపోయాయి. శనివారం కూడా వాగు అలాగే పొంగడంతో రాకపోకలకు నిలిచిపోయాయి. మండల పరిధిలోని రామేశ్వంబండలో నిర్మాణ దశలో ఉన్న బ్రిడ్జి శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వాగు తెగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలనీ రోడ్ల మీద, జాతీయ రహదారిపై వర్షపు నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. బీరంగూడ చౌరస్తా వద్ద డ్రైనేజీ నీరు పొంగి పొర్లడంతో దుకాణ సముదాయాలల్లో డ్రైనేజీ నీరు చేరింది. రోడ్లపై కూడా డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు నరకయాతన పడ్డారు. అధికారులు ఎవరూ రాకపోవడంతో ప్రజలే సెల్లార్‌లోకి వచ్చిన నీటిని మోటార్ల ద్వారా బయటకు తోడేశారు.

కార్పొరేటర్ పర్యటన



ఆర్‌సీ పురం: నాలాలో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

స్వల్పపాటి వర్షానికి రోడ్లు జలమయం అవుతున్నాయని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి పడిన వర్షాలకు పలు కాలనీల్లోని రోడ్లు జలమయం అయ్యాయి. దాంతో శనివారం ఉదయం కార్పొరేటర్ పట్టణంలో పర్యటించారు. రోడ్లపై నిలిచిన నీరును సిబ్బందితో తొలగించారు. వర్షపునీరు పోయే నాలాలో చెత్త పేరుకుపోవడంతో చెత్త తొలగింపజేసి నీటిని సాఫీగా పోయేలా చర్యలు తీసుకున్నారు.

న్యూస్ బాక్స్

విద్యార్థులకు రుబెల్లా టీకాలు



జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని బొల్లారం గ్రామంలో ఆయా ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు శనివారం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది రుబెల్లా టీకాలనుఅందించారు. బొల్లారంలోని ఆక్స్‌ఫర్డ్ ప్రాథమిక పాఠశాల, వాగ్దేవి పాఠశాలల్లో వైద్య సిబ్బంది రెబెల్లా టీకాలను వేశారు. ఈ టీకాలను తప్పక 5 నుంచి 15ఏళ్ల వయస్సు ఉన్న బాల, బాలికలకు వేయించాలని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంటు సుకృత్‌కుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీగా మల్లేష్



పటాన్‌చెరు టౌన్ :యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీగా మల్లేష్‌యాదవ్ నియమితులయ్యారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లేష్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ శంకర్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు నరేష్‌ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు పురుషోత్తమ్, చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి

పటాన్‌చెరు:రామచంద్రాపురంలో విశాలమైన క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి రామచంద్రాపురం తెల్లాపూర్ మెథడిస్ట్ చర్చిలో పాస్టర్‌ల సమావేశం నిర్వహించారు. నూతన మండల పాస్టర్ల సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రైస్తవుల సమస్యలపై తనకు అవగాహన ఉందని ఎమ్మెల్సీ స్పష్టం చేశారు. వారికి అన్ని విధాల సహకరిస్తానని చెప్పారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మట్టి విగ్రహాలపై ప్రచారం

పటాన్‌చెరు:అమీన్‌పూర్ పంచాయతీలో మట్టి వినాయకులనే పెట్టాలనే ప్రచారం ఊపందుకుంది. వినాయక చవితికి ముందు నుంచి ఈ ప్రాంతంలో చిన్నారులు మొదలుకుని పంచాయతీ పెద్దలు కూడ మట్టి వినాయకులపై ప్రచారం చేస్తుండటంతో ప్రజలు చాలా మంది తమ ఇళ్లలో మట్టి వినాయకులనే పెట్టుకుని పూజలు ప్రారంభించారు. అమీన్‌పూర్ పెద్ద చెరువును బయోడైవర్సిటీ సైట్‌గా గుర్తించడానికి కృషి చేసిన స్థానిక ఎస్‌పీఎఫ్ అదనపు డీజీ చెరువులో రసాయనాలతో చేసిన విగ్రహాలను చెరువులో వేయరాదనే ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఆమె సూచనలకు అనుగుణంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సైతం ఇంటింటా తిరుగుతూ మట్టి వినాయకులను పూజించాలని చెప్పారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పటాన్‌చెరు:గీతం యూనివర్సిటీ విద్యార్థులు మండలం పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఐటీసీ సీనియర్ మేనేజర్ ఎస్ఎన్ ఉమాకాంత్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ పాల్గొని ఆ పుస్తకాలను చిన్నారులకు అందించారు. రుద్రారం హెచ్ఎం ప్రకాశ్, బీటెక్ నాగో ఏడాది విద్యార్థి జి.మణికంఠ నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రామ్‌మాధవ్‌ను కలిసిన నందీశ్వర్‌గౌడ్



పటాన్‌చెరు:హైదరబాద్‌కు విచ్చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్‌ను మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ శనివారం కలుసుకున్నారు. ఆయనకు స్వాగతం పలికిన నందీశ్వర్‌గౌడ్‌తో పటాన్‌చెరుకు చెందిన బీజేపీ నాయకులు కూడ ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ బలంగా ఉందని వివరించారు.

మదర్ థెరిసా సేవలు చిరస్మరణీయం



పటాన్‌చెరు:మదర్ థెరిసా సేవలు చిరస్మరణీయమని కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం జిల్లా రవికుమార్ అన్నారు. శనివారం థెరిసా జయంతి సందర్భంగా కొందరు వికాలంగ కుటుంబీకులకు ప్రైవేటు స్కూల్ యాజమాన్యం నిత్యావసర సరుకులను అందించారని ఆయన తెలిపారు.

లోకల్ వాయిస్

దోమల బెడద నివారించాలి



పటాన్‌చెరు టౌన్ : మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో దోమలు బెడద ఎక్కువైంది. దోమలతో విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి.ఫాగింగ్ చేసి దోమల బెడదను నియంత్రించాలి. గ్రామంలో వాడవాడల మురుగు కాలవలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. దోమల మందును మురుగు కాలవల గుండా స్ప్రే చేయించాలి.

–డప్పు రాజు, వైఎస్సార్‌సీపీ నేత

12
మన పటాన్‌చెరు
సాక్షి
సంగారెడ్డి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)
ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.
జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)

న్యూస్ బాక్స్

శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలి



బతుకమ్మ ఆడుతున్న సుధారాణి తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు):వినాయకుడి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని అమీన్‌పూర్ ఎంపీటీసీ సభ్యురాలు కాటా సుధారాణి పిలుపునిచ్చారు. శుక్రవారం వినాయకచవితి పండుగ కావటంతో జిన్నారం మండలంలోని కొర్లకుంట, నల్తూర్, మాదారం గ్రామాల్లోని వినాయకుడి మండపాలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం స్వామివారి సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో సుధారాణి పాల్గొన్నారు. మహిళలతో కలిసి గ్రామంలో బతుకమ్మను ఆడారు. గ్రామాల్లోని మహిళలు, యువతులతో మాట్లాడి వారి సమస్యలను సుధారాణి స్వయంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పటాన్‌చెరు:పటాన్‌చెరు పట్టణంలో కొందరు ఆయా పార్టీలకు చెందిన మహిళలు బీజేపీలో చేరారు. శనివారం బీజేపీ రాష్ట్ర నాయకురాలు సి.గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో వారు ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. పార్టీలో చేరుతున్నవారందరికీ బీజేపీ కండువాలు చుట్టి పార్టీలోకి ఆమె స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజన్‌సింగ్, మోహన్‌గౌడ్, వడ్ల కిట్టు సుజాత, జంగమ్మ, రవినాయక్ పాల్గొన్నారు.



తవ్వేశారు.. వదిలేశారు

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వల్లికార్జునగర్‌లో 15 రోజుల క్రితం తాగు నీటి పైపులను వేసేందుకు అధికారులు రోడ్డును తవ్వేశారు. అసంపూర్తిగా పనులు చేసి చేతులు దులపుకున్నారు. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
- రామచంద్రాపురం(పటాన్‌చెరు)

భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు




పటాన్‌చెరుటౌన్: స్వామివారి అభిషేకంలో పాల్గొన్న భక్తులు, జిన్నారం: వినాయకుడి సన్నిధిలో యువకులు




రామచంద్రాపురం: పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, బండ్లగూడలో ఎంపీపీ తదితరులు

పటాన్‌చెరు టౌన్:వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వాడవాడలా గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పరిధిలోని ముత్తంగిలో గణేష్ మండపం వద్ద జెడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్, పాశంమైలారం సర్పంచ్ సుధాకర్ గౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కార్పొరేటర్ శంకర్‌యాదవ్, వర్తక సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రారం గణేష్‌గడ్డ ఆలయం శుక్ర, శనివారాల్లో ఉదయం 6గంటల నుంచే భక్తులతో కిటకిటలాడింది.

జిన్నారం/గుమ్మడిదల(పటాన్‌చెరు): మండల కేంద్రమైన జిన్నారంలో యువజన సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. బొల్లారం, ఖాజీపల్లి,మాదారం, గడ్డపోతారం తదితర గ్రామాల్లో వినాయక చవితి పండుగ ఉత్సవాలను ప్రజలు జరుపుకున్నారు. గుమ్మడిదల మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి సన్నిధిలో సంఘం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, సీజీ ఆర్ ట్రస్టు అధినేత గోవర్ధన్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. బొంతపల్లిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దెరాజు కుటుంబ సమేతంగా స్వామివారి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

పటాన్‌చెరు: గణేష్ గడ్డ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే టీ.నందీశ్వర్‌గౌడ్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు):రామచంద్రాపురంలో జరిగిన వినాయక ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ అంజయ్యాయాదవ్, స్థానిక నాయకులు కుమార్‌గౌడ్, మోహన్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డిలు పాల్గొన్నారు. బండ్లగూడలో ఎంపీపీ యాదగిరియాదవ్, నాగులపల్లిలో జెడ్పీటీసీ సభ్యులు రాములుగౌడ్, బీరంగూడ కమాన్ వద్ద పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌పుష్పనాగేశ్‌యాదవ్, షిరిడి సాయికాలనీలో బీజేపీ నాయకులుఅంజిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో ఆదివారం పద్మావతి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి సోమవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

క్రీడా దుస్తుల పంపిణీ



రామచంద్రాపురం (పటాన్‌చెరు):క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యాపార వేత్త, టీఆర్ఎస్ నాయకులు టి.కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.

పారిశ్రామికవాడలో పొగ కలకలం



జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఖాజీపల్లి పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలోని గోదాంలో నిలవ ఉన్న రసాయన డ్రమ్ముల నుంచి వాయువులు వెలువడటం తీవ్ర కలకలం రేపింది. హెటిరో పరిశ్రమలోని గోదాంలో ఈ సంఘటన శనివారం జరిగింది. గోదాంలో నిల్వ ఉన్న హెసీఎల్ డ్రమ్ముల నుంచి వాయువులు ప్రమాద వశాత్తు బయటకు వెలువడ్డాయి. వెంటనే పరిశ్రమ యాజమాన్యం వాయువులను నివారించేందుకు ప్రత్యేక ఫోంను వాడారు.

ఇంటర్వ్యూ

అంశం: డీజేల అనుమతి
వేణుగోపాల్‌రెడ్డి
సీఐ, బీడీఎల్



ప్రశ్న: వినాయక మండపాల వద్ద డిజేలకు అనుమతి ఉందా ?
జవాబు : గణేష్ మండపాలు,ఊరేగింపులకు డీజేలకు అనుమతి లేదు.
ప్రశ్న: మండపాల వద్ద మైక్‌లకు ఎప్పటి వరకు అనుమతి ఉంది ?
జవాబు : రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉంటుందని ఆ తరువాత ఎలాంటి మైక్‌ను ఉపయోగించవద్దు.
ప్రశ్న:డీజేలకు అనుమతి ఉందని ప్రచారం సాగుతుంది నిజమేనా ?
జవాబు : డీజేలకు ఎలాంటి అనుమతి రాలేదు.
ప్రశ్న:నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ ?
జవాబు : వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసు శాఖ నుండి విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలి. తీసుకోకుండా విద్యుత్ ఉపయెగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మండపాల వద్ద నిర్వహకులు ఉండాలి.హుండీని , లడ్డులను మండపంలో ఉంచకుండా సురక్షిత ప్రాంతంలో ఉంచాలి.
ప్రశ్న: ముందస్తుగా ఏమైనా సలహాలు అందించారా ?
జవాబు : పట్టణ మరియు అన్ని గ్రామాల మండపాల వినాయక ఉత్సహ కమిటి సభ్యులకు పోలీసు స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశాలను ఇప్పటికే నిర్వహించాం.అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి.
-పటాన్‌చెరు టౌన్



సాక్షి మన సంగారెడ్డి

sunday special

5

ఆదివారం | ఆగస్టు | 27 | 2017

హలో సాక్షి..

సంగారెడ్డి టౌన్: 99854 89901, సంగారెడ్డి రూరల్: 77021 08156, సంగారెడ్డి అర్బన్: 95737 01997, సంగారెడ్డి జోన్: 85019 25249, సదాశివపేట: 97053 47294 సదాశివపేట రూరల్: 93464 69540, కొండాపూర్: 99893 26068, హత్నూర: 99669 10336, సంగారెడ్డిక్రైం: 94935 37021

public voice

సమస్యలు పరిష్కరించండి



బాలజినగర్‌లో నెలకొన్న సమస్యలు వెంటనె పరిష్కరించాలి. మురుగు కాలువలు, అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ప్రస్తుత వర్షాకాలంలో రోడ్లపై గుంతలు ఏర్పడి నీరు నిలిచి ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బందికరంగా ఉంది.చెత్తాచెదారం ఎక్కడికక్కడె వేయడంతో దుర్గందం వెదజల్లుతోంది. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

–శ్యాంసుందర్

రోడ్డు పనులు పూర్తి చేయాలి



పట్టణ పరిధిలో చేపడుతున్న ప్రధాన రహదారి పనులను వెంటనే పూర్తి చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. నత్తనడకన పనులు జరుగుతుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విస్తరణ రోడ్లకు ఇరువైపులా కంకర వేసి వదిలి వేస్తున్నారు.

–రవి కార్మికుడు

కాలువ నిర్మించాలి



పట్టణ పరిదిలోని వీరభద్రనగర్ కాలనికి అనుసంధానంగా ఉన్న ప్రధాన మురుగు నీటి కాలువకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. రోడ్డు విస్తరణలో భాగంగా పూర్తి స్థాయిలో నిర్మాణం జరిపితే సమస్య తొలుగుతోంది. రోడ్డుపై వినాయక మండపం వీరభద్రస్వామి దేవాలయం ఎదుట ఏర్పాటు చేశాం. వర్షం కురిసినప్పుడు రోడ్డుపై మురుగునీరు చేరుతోంది.

–బానాల శ్రీకాంత్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

జై..జై గణేశా



మున్సిపల్ పరిధిలో 23 వార్డుల ప్రాంతాల్లోని వాడవాడల 95 వినాయక,60 వరకు బాలవినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణ పరిధిలోని పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో 15ఫీట్లకు పైగా పూగా వివిధ ఆకారాలు, ఆకృతులతో ఆకట్టుకునేలా విగ్రహాలను ప్రతిష్ఠించారు. పట్టణంలోని పాతకేరిలోని రాణాప్రతాప్ వినాయక్ సేవాసదన్ ఆధ్వర్యంలో రంగురంగుల మండపాన్ని తయారు చేశారు, లంబోదర, బజ్‌రంగ్‌దళ్, గజకర్ణరాయ్, శ్రీరాంసేన, శ్రీభవానిమందిర్, శ్రీవాజిసేన, శ్రీరాఘవేంద్ర, నవశక్తి, తదితర యూత్‌ల ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. -సదాశివపేట

న్యూస్ బాక్స్

గణనాథునికి పూజలు



సదాశివపేటరూరల్ (సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఎన్కేపల్లి, ఆరూర్, కంబాలపల్లి, రేజింతల్, నిజాంపూర్, పెద్దాపూర్, నందికంది, సిద్ధాపూర్, అంకేనపల్లి, చందాపూర్, ఆత్మకూర్, బాబిల్గాం తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రతి గ్రామంలో యువజన సంఘాల, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.



వినాయక చవితి పండుగను మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హత్నూర , దౌల్తాబాద్, గుండ్ల మాచునూర్, చింతల్‌చెర్వు, సిరిపురతో పాటు అన్ని గ్రామాల్లో సుమారు వందకు పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.దౌల్తాబాద్ శివాలయంలో ప్రత్యేక మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.

– హత్నూర(సంగారెడ్డి)

శ్రీవారికి ప్రత్యేకపూజలు



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్లో గల వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో పూజలను నిర్వహించేందుకు భక్తులు పెద్దఎత్తున బారులు తీరారు. సుప్రభాత సేవ, అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వేంకన్న, ఉప సర్పంచ్ ఒగ్గ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు.. కౌన్సిలర్ వాయిస్

సంగారెడ్డి టౌన్ : పట్టణంలోని ఆరోవార్డు పరిధిలో పెద్ద మోరీ(ప్రధాన మురుగు కాలవ) పాడైపోయింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోరీపై పైకప్పు లేక పోవడంతో స్థానిక కాలనీ వాసులకు దుర్గంధం వస్తోంది. అధికారులు స్పందించాలి. మోరీని తిరిగి నిర్మించాల్సి ఉంది. రామ్ మందిర్ నుండి ఖాసీం సాహెబ్ ఇంటి వరకు దీనితో పాటు భవానీ మందిర్ నుండి దిడ్డి గౌని వరకు బీటీ రోడ్డు వేయాల్సి ఉంది. అంతర్గత రోడ్లు సైతం పాడైపోయాయి. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లు వేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు. వార్డు పరిధిలో చెత్తా చెదారం పేరుకుపోయింది. రోజూ చెత్త సేకరించకపోవడంతో ఈ సమస్య తలెత్తింది.



ఆరో వార్డు కౌన్సిలర్‌గా రెండోసారి ఎన్నికయ్యా. ఇప్పటికే వార్డు పరిధిలో 60 శాతం పనులు పూర్తి చేశా. పెద్ద మోరీ (ప్రధాన మురుగు కాలవ) నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయి. త్వరలోనే పనులు చేపడతాం. వార్డు లోని అంతర్గత రోడ్లతో పాటు రామ్ మందిర్ నుండి ఖాసీం సాహెబ్ ఇంటి వరకు, భవాని మందిర్ నుండి దిడ్డి గౌని వరకు నిధలు విడుదలయ్యాయి. టెండర్లు పిలిచి త్వరలో పనులు పూర్తి చేస్తాను. పదవీ కాలం ముగిసే లోపు వంద శాతం అభివృద్ధి చేస్తా . చెత్త విషయంపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశాను సమస్య పరిష్కరిస్తామన్నారు .

–ఉదయకిరణ్, ఆరో వార్డు కౌన్సిలర్

పత్తి చేనులోకి వర్షపు నీరు

హత్నూర(సంగారెడ్డి): మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పత్తి చేనుల్లోకి నీరు చేరడంతో కొంత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.మండలంలోని గుండ్ల మాచునూర్, బోరపట్ల, పన్యాల, బడంపేట, నవాబుపేట తదితర గ్రామాల శివారులోని పత్తి చేనుల్లోకి వర్షపు నీరు చేరింది.పత్తికి కొంత నష్టం జరిగినప్పటికీ వరి,మొక్కజొన్న పంటలకు ఈ వర్షంతో ఎంతో మేలు చేకూరిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని పలు చెరువు, కుంటల్లో సైతం నీరు రావడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు.

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
అర్జున్‌రెడ్డి: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

జేసీబీతో కాలువలు శుభ్రం



సదాశివపేట: మున్సిపల్ పరిదిలోని ప్రధాన మురుగు కాలువలను జేసీబీ సహాయంతో యుద్ధ ప్రతిపాదికన శుభ్రం చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్ఆబ్‌కాన్ తెలిపారు, శుక్రవారం నుంచి శనివారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకుని పట్టణంలోని పలు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్‌లు పర్యవేక్షించారు.

సబ్సిడీ విడుదల చేయాలి



సంగారెడ్డి టౌన్ : ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ విడుదల చేయాలని, నిరుపేద దళితులకు మూడెకరాల భూమిని త్వరితగతిన ఇప్పించాలని జిల్లాలో యూనిట్లను పెంచుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణం మంజూరు చెయ్యాలని తెలంగాణ అంబేడ్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర ఎండీ లచ్చు రామ్ భూక్యాను కోరారు. శనివారం సంగారెడ్డి పర్యటనలో భాగంగా స్థానిక ఐబీలో జగన్ తదితరుల వినతిపత్రం అందజేశారు. సమితి సభ్యులు దుర్గాప్రసాద్, విల్సన్, సురేష్, విష్ణు, శ్రీకాంత్ ఉన్నారు.

కొనసాగుతున్న నిరసనదీక్షలు

కొండాపూర్(సంగారెడ్డి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ఉద్యోగుల సంక్షేమ సం ఘం అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె శనివారం నాటికి 11వ రోజుకు చేరింది.



లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధికి సంబంధించి రూ.8,17,500 చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

-సదాశివపేట(సంగారెడ్డి)

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి



సంగారెడ్డి:లాల్‌బాగ్ గణేషుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పోతిరెడ్డిపల్లిలో..



మారేపల్లిలో..



సదాశివపేటలో..

సంగారెడ్డి టౌన్ : పట్టణం లో శుక్ర వారం ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయకచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు పట్టణ పరిధిలోని 31 వార్డులలో ప్రధాన కూడళ్లు , వీధుల్లో , యూత్ అసోసియేషన్లు భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో 201 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు . ఏడు దశాబ్దాలకు పైగా పండుగను నిర్వహిస్తున్న మాధవ నగర్ వడ్డే వీర హనుమాన్ మందిర్ గణనాధుడు లాల్‌భాగ్ గణేశుడిగా ఈసారి దర్శనమిచ్చారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆభరణాలతో గణనాథుడికి పూజలు నిర్వహించారు . గంజి మైదానంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 21 అడుగుల మట్టి గణపతి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . శివాజీ నగర్ లో నిర్వహించిన మండపం లో మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు వినాయక పూజలు చేశారు . జిల్లా పోలీస్ కార్యాలయం ప్రక్కన గల పోలీస్ క్వార్టర్స్ లోకాలని వాసులు గణపతిని ప్రతిష్టించగా జిల్లా ఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు చైతన్య యువజనసంఘం నేతృత్వంలో 21 అడుగుల భారీ ఎత్తైన వినాయక విగ్రహాన్ని ఏరోపాటు చేశారు ఎక్కడ ఏర్పాటు చేసిన 55 అడుగుల వినాయక మండపం ఆకట్టుకుంటోంది .డీఎస్పీ తిరుపతన్న , ఆ సంఘం గౌరవ అధ్యక్షులు రాజ శేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు . పట్టణ పరిధిలోని వైకుంఠ పురం లో 18 అడుగుల గణనాధుడు కొలువు తీరుగా ఆలయ ప్రధానార్చకులు వరదాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .

సంగారెడ్డి రూరల్: పోతిరెడ్డిపల్లిలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో గణేషుడి విగ్రహానికి గ్రామ సర్పంచ్ సుమంగళిచంద్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు,వార్డు సభ్యులు హేమలతదశరథ్‌రెడ్డి, నాయకులు జగ్గరి రామకృష్ణారెడ్డి,మున్నూరి శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో ఏర్పాటు చేసిన విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొండాపూర్(సంగారెడ్డి):వినాయకచవితి సందర్భంగా మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో గల హనుమాన్ మందిర్ యువకులు వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.

Zone Guide

నేటినుంచి మహాసభలు

సంగారెడ్డి రూరల్: తెలంగాణ రాష్ట్ర వికలాంగుల జాతీయ వేదిక ద్వితీయ మహాసభలు ఆది, సోమవారాల్లో నిర్వహించనున్నట్లు వేదిక ప్రధాన కార్యదర్శి అడివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం సంగారెడ్డి చౌరస్తా వద్ద బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు పాల్గొంటారన్నారు.సోమవారం పోతిరెడ్డిపల్లిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ప్రతినిధుల సభను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు జీఎన్ నాగరాజు పాల్గొంటారని తెలిపారు.

నూతన పెన్షన్‌ను రద్దు చేయాలి

సదాశివపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈఏ రాష్ట్ర నాయకుడు పోల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 1న సా మూహిక సెలవు పాతపెన్షన్ దీక్ష వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి అంజన్‌కుమార్, మండల అధ్యక్షుడు శివశంకర్ పాల్గొన్నారు,

సమస్యలు పరిష్కరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలనీ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంగారెడ్డిలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 28న అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాను నిర్వహిస్తామన్నారు.

ఇంటర్వ్యూ

అంశం:సాక్షరభారత్



నాగయ్య
కోఆర్డినేటర్

ప్రశ్న:సంగారెడ్డి పూర్వ మండలంలో ఎన్ని సాక్షర భారత్ కేంద్రాలు ఉన్నాయి?
జవాబు: 27 గ్రామ పంచాయతీలకు గానూ 27 సాక్షర భారత్ కేంద్రాలు వున్నాయి
ప్రశ్న: ఎంతమంది గ్రామ కోఆర్డినేటర్లు ఉన్నారు?
జవాబు: 54 మంది గ్రామ కోఆర్డినేటర్లకు గాను ప్రస్తుతం 50 మంది మాత్రమే పని చేస్తున్నారు.
ప్రశ్న: ఎంతమంది వయోజనులకు విద్యను అందిస్తున్నారు?
జవాబు: గ్రామ పంచాయతీకి వంద మంది చొప్పున వయోజనులకు విద్యను అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం.
ప్రశ్న: సాక్షర భారత్ విద్యా కేంద్రాల్లో ఎలాంటి విద్యను నేర్పిస్తున్నారు?
జవాబు: వయస్సుతో నిమిత్తం లేకుండా వయోజనులందరికీ చదవడం, రాయడం, రెండంకెల కూడికలు, తీసివేతలను నేర్పిస్తాం.
ప్రశ్న: కేంద్రాల్లో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా?
జవాబు: మొదటి, రెండవ వాచకాల కథల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి
ప్రశ్న:కేంద్రాలకు వచ్చే వయోజనులకు పరీక్షలు నిర్వహిస్తారా?
జవాబు: ఏడాదికి రెండుసార్లు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షను నిర్వహిస్తాం.ఇటీవలే నిర్వహించిన పరీక్షకు మండంలో 330 మంది వయోజనులు హాజరయ్యారు.

-సంగారెడ్డి రూరల్